తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 305 పేజీలు: 8+16 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం
fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 305 పేజీలు: 8+16 వెల: 6.50

మళ్లీ ఆదర్శ రైతు వ్యవస్థ! 2

16న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

## 16 గం. రాత్రి.. 8 గం. పగలు!



### ఈ నెల 21న 'ప్రత్యేక రోజు'

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** దేశంలో శీతాకాలం మొదలవడంతో పగలు తగ్గుతుండగా రాత్రి ఎక్కువవుతోంది. గత సెప్టెంబర్ నెల వరకు పగలు ఎక్కు వగా రాత్రి తక్కువగా వుండగా అక్టోబర్ నుంచి ఇందులో వ్యత్యాసం మొదలయ్యింది. నవంబరులో ఇది మరింత పెరిగి డిసెంబర్ నెల 21వ తేదీకి మరింత హెచ్చు స్థాయికి చేరింది. వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాని ప్రకారం ఈ నెల 21న భారత్‌లోని చాలా నగరాలలో రాత్రి 16 గంటలు వుండనుండగా పగ లు కేవలం ఎనిమిది గంటలు మాత్రమే వుండనుంది. ఇలా జరగడానికి శీతాకాలం అయనాంతం కారణం. ఆ రోజున సూర్యుని నుంచి భూమికి దూరం ఎక్కువగా >>2



## అంతరిక్షంలో అంతులేని చెత్త!

- ఉపగ్రహ వ్యర్థాలతో నిండిపోతున్న గగనం
- యేటా వేల సంఖ్యలో రోదసిలోకి ఉపగ్రహాలు
- పరస్పరం ఢీకొనే పరిస్థితిని పలుమార్లు తప్పించిన శాస్త్రవేత్తలు
- రాకెట్లు పేలిపోవడంతో నలుదిశలా వ్యాపిస్తున్న శకలాలు

**న్యూయార్క్, డిసెంబరు 2:** ఉపగ్రహ ప్రయోగాలు వేగవంతం కావడంతో భూదిగువ కక్ష్య అంతరిక్ష వ్యర్థాలతో కిక్కిరిసిపోయే ప్రమాదం ఉందని ఐరాసకు చెందిన ఓ ప్యానెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం భూదిగువ కక్ష్యలో 14,000 ఉపగ్రహాలు సంచరిస్తుండగా..వీటిలో 3,500 నిరుపయోగమైనవి కాగా.. వీటి ప్రయోగాల కారణంగా తయారైన 12 కోట్ల రాకెట్ శకలాలు కూడా ఉన్నట్లు అమెరికాకు చెందిన స్లింగ్‌షాట్ ఏరోస్పేస్ గణంకాలు చెబుతున్నాయి. >>2

## ఒక్క యేటిలో 50 వేల ఉద్యోగాలు
# ఒక కొత్త చరిత్ర

### చిన్న ఆరోపణ లేకుండా పనిచేస్తోన్న టిజిపిఎస్సీ
### త్వరలోనే గ్రూప్ - 1 నియామక పత్రాలు
### మరో పదేళ్లు కాంగ్రెస్ అధికారమే
### ఆరోగ్య ఉత్సవాలు ప్రారంభించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు2:** చిన్న ఆరోపణ లేకుండా టీజీపీఎస్సీ పని చేస్తోందని, త్వరలోనే గ్రూప్-1 నియామక పత్రాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజకీయ పునరావాస కేంద్రాలుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని సీఎం ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ మార్గ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాలను సోమవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ వేడుకలను రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత ముఖ్యంగా విద్య, వైద్యం అని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చాలా మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. 6,500 మందిని కొత్తగా వైద్యారోగ్యశాఖలో నియమించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఏడాదిలో వైద్యారోగ్య శాఖలో 14 వేల మంది నియామకం ఒక >>2



సోమవారం హైదరాబాద్‌లో ఆరోగ్య ఉత్సవాలను జెండా ఊపి ప్రారంభిచిన సిఎం రేవంత్. చిత్రంలో డి సిఎం భట్టి, మంత్రి దామోదర తదితరులు

రూ.600 కోట్ల కోకాకోలా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభించిన సిఎం రేవంత్ 7

అప్పులు దాటి అభివృద్ధి బాట



సోమవారం న్యూఢిల్లీలో స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన భేటీ అయిన అఖిలపక్షం

## రాజ్యాంగంపై చర్చకు ఓకే

### స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష పార్లమెంటరీ పార్టీల సమావేశం
### భేటీ సజావుగా సాగిందన్న కేంద్ర మంత్రి రిజిజు

**న్యూఢిల్లీ,డిసెంబరు 2:** వారంరోజులపాటు నిరవధిక నిరసనలతో అట్టుడికిన పార్లమెంటు అఖిలపక్ష సమావేశంతో కొంత మేర సద్దుమణిగింది. రాజ్యాంగంపైచర్చించేందుకు ఉభయసభల్లోని ఎంపిలు అందరూ అంగీకరించారు. ఈనెల 13,14 తేదీల్లో లోక్‌సభలోను, 16,17 తేదీల్లోరాజ్యసభలోను రాజ్యాంగంపై చర్చకు ప్రవేశపెడుతున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు చెప్పారు. పార్లమెంటు సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం భావ్యం కాదని అందువల్లనే అందరు ప్రతిపక్షసభ్యులను సహకరించాలని విజ్ఞప్తిచేస్తున్నట్లు చెప్పారు.స్పీకర్‌ఓంబిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశం తర్వాత సమావేశం వివరాలను కేంద్రం మంత్రి మీడియాకు వివరించారు. శీతాకాల పార్లమెంటుసమావేశాలుప్రారంభం అయిన తర్వాత ఇప్పటివరకూ సజావుగా సాగలేదని, వాయిదాలు పడుతూనే ఉందని అందువల్లనే విపక్ష పార్టీలు సహకరించాలని,అర్థవంతమైన చర్చలు కొనసాగాలన్న లక్ష్యంతో >>2



## కాళేశ్వరంపై బడ్జెట్ సమావేశాల్లో ఘోష్ నివేదిక

### జనవరిలో కెసిఆర్, హరీష్‌ల వివరణలు తీసుకొనే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 2,ప్రభాతవార్త:** కాళేశ్వరం వైఫల్యంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ నివేదికను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నివేదించే అవకాశం ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజి ఏడవ బ్లాక్ కుంగిపోయిన ఘటనపై నిర్మాణంలో లోపాలు ముఖ్యంగా మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిల డామేజిలపై క్షేత్రస్థాయిలో ఇంజనీర్లను సుమారు 53 మందిని విచారించారు. హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఈ ప్రక్రియ కొనసాగింది.సోమవారం ముగ్గురు ఇంజనీర్లను క్రాస్ ఎగ్జామినేషన్ చేయడంతో నవంబరు మూడోవారం మొదలైన ఒక విచారణ అంకం ముగిసింది. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, >>2

### ఇబ్రహీంపట్నంలో పరువు హత్య కలకలం:
### అక్కను కారుతో ఢీ కొట్టి.. కత్తితో నరికి
# చంపిన తమ్ముడు

### కులాంతర వివాహమే కారణం అంటున్న గ్రామస్తులు
### సంఘటన స్థలాన్ని పరిశీలించిన మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి
### సాగర్ రహదారిపై కుటుంబ సభ్యులు, కుల సంఘాల ఆందోళన



నాగమణి (ఫైల్)

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో దారుణం జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో సొంత అక్కను తన తమ్ముడు హత్య చేశాడు. తన మాట వినకుండా తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకుందని పగ పెంచుకుని హత్య చేసినట్లు తెలుస్తుంది. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. ఇబ్రహింపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన కొంగర రమేష్ కూతురు నాగమణి (28)గా గుర్తించారు. ఆమే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంది. చిన్నతనంలోనే నాగమణి తల్లిదండ్రులు మృతి చెందారు. నాగమణి తమ్ముడు పరమేష్ కలిసి ఉంటున్నారు. కాగా నాగమణి పాఠశాల నుండే అదే గ్రామానికి చెందిన బండారి శ్రీకాంత్ అనే వ్యక్తితో ప్రేమవ్యవహారం కొనసిగిస్తుంది. కాగా నాగమణి సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితం వేరే వ్యక్తితో పెద్దలు కుదిరించిన వివాహం జరిపారు. కానీ అప్పటికే శ్రీకాంత్ తో ప్రేమలో ఉండటంతో పెద్దలు కుదిరించే వివాహం జరిగిన వ్యక్తితో రెండు సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. కాగా తర్వాత శ్రీకాంత్ ఆమె బాగోకులు చూసుకున్నారు. నాగమణికి 2020లో పోలీసు ఉద్యోగం సాధించింది. కొంత కాలంగా వనస్థలిపురం ఏరియా సహారా ఎస్టేట్స్ లో ఇల్లు అద్దెకు తీసుకుని సహజీవనం చసున్నారు. అయితే నాగమణికి శ్రీకాంత్ తో నవంబర్ 10న యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నారు.తరువాత ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో నాగమణి తమ్ముడిని పిలిపించి అడగగ పోలీస్ స్టేషన్ లోనే చంపేస్తానని బెదిరించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆస్తి తగాదాలు కూడా హత్యకు కారణమని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు.కాగా సోమవారం ఉదయం రాయపోల్ నుండి మాన్యగూడ మీదుగా >>2



సోమవారం అమరావతిలో భేటీఅయిన ఏపీ, తెలంగాణ సిఎస్‌లు

## రాష్ట్ర విభజన సమస్యలపై అమరావతిలో తెలంగాణ, ఏపి సిఎస్‌ల భేటీ

# తేలని అప్పుల పంచాయితీ

### రెండు అంశాలపై ఉభయులు ఓకే
### కొలిక్కిరాని విద్యుత్ బకాయిలు

**విజయవాడ డిసెంబర్2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ భేటీ అయింది. ఏపీలో తొలిసారి జరుగుతున్న ఈ భేటీలో ఇరు రాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశమైంది. విభజన చట్టంలోని 9,10 షెడ్యూల్‌లో సంస్థల ఆస్తుల పంపకాలపై ప్రధానంగా చర్చించారు.మూడు అంశాలపై ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం జరిగిందని అధికారులు తెలిపారు. విద్యుత్ బకాయిల అంశంపై పంచాయితీ ఎటూ తేలలేదు. ఈ అంశంపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య గంటలకుపైగా తర్జనభర్జనలు జరిగాయి.కేంద్రం ఈ బకాయిలు చెల్లించాలని నిర్దేశించినందుకు టీజీ ఇందుకు అంగీకరించాలని ఏపీ కోరింది. రూ. 861 కోట్ల మేర లేబర్ సెస్ ను ఏపీ తెలంగాణల మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. పన్నులు పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై పంపకాలపై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడ్డారు. 9, 10 షెడ్యూలు సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల విషయంలోనూ పంచాయితీ తేలలేదు. ఉద్యోగుల మార్పిడిపైనా సమావేశంలో సుదీర్ఘ చర్చించారు. ఎక్సైజ్ శాఖకు సంబధించి ఏపీకి అధికంగా చెల్లించిన 81 కోట్ల రూపాయల బకాయిల అంశం పరిష్కారమైంది. వాటిని తిరిగి చెల్లించినట్లు ఏపీ వివరించింది. డ్రగ్స్ రవాణాపై రెండు రాష్ట్రాల పోలీసు, ఎక్సైజ్ శాఖలతో జాయింట్ కమిటీ వేయాలని రెండు రాష్ట్రాల సీఎస్ అధికారులు నిర్ణయించారు. మరో రెండు అంశాలపైనా ఏకాభిప్రాయం కుదిరింది. దీనిపై రెండు రాష్ట్రాలు ఒప్పందానికి రావాలనీ నిర్ణయించారు. మరోమారు విభజన అంశాలపై సమావేశం కావాలని ఏపీ తెలంగాణ సీఎస్‌లు నిర్ణయించుకున్నారని అధికారులు తెలిపారు.ఈ ఏడాది జులై 5 న తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ భేటీకి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో ఏపీ నుంచి సీఎస్, ఆర్థిక శాఖ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి , జెన్‌కో సీఎండీ , వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ హాజరుకాగా తెలంగాణ నుంచి సీఎస్, ఆర్థిక, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

## లారీ బీభత్సం



లారీకింద నలిగిన బతుకులు

### కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లిన వాహనం
### చేవెళ్లలో ఘోర ప్రమాదం
### నలుగురు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

**చేవెళ్ల, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అలూరు స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే ముగ్గురు మృతి చెందిగా మరోకరు అసుపత్రిలో చికిత్స పోందుతు మృతి చెందగా పలువురికి తీవ్రగాయాలైన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగింది.రోడ్డు ప్రమాద విషయం తెలయగానే హుటా హుటా హుటిన సంఘటన స్ధలం వద్దకు చేవెళ్ల సిఐ శ్రీధర్‌భూపాల్ చెరుకుని గాయపడినవారిని అసుపత్రికి తరలించి,లారీలో చిక్కుకున్న మృత దేహలను భయటకి తీశారు.తీవ్రంగా గాయడ్డ వారిని అసుపత్రికి తరలించారు. కురగాయాల వ్యాపారులపైకి లారీ దూసుకువెళ్లిన ప్రమాదంలో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందగా, పలువురు పరిస్థితి విషయమయంగా ఉంది.హైదరాబాద్ నుండి వికారాబాద్ వైపుకు వెళ్తున్న లారీ అతివేగంగా వెళ్తు చేవెళ్ల ఆలూరు స్టేజీ సమీపంలో కూరగాయాలు అమ్ముతున్న కురగాయాల వ్యాపారులపైకి >>2

## యధేచ్ఛగా బియ్యం దందా



### 11 నెలల్లో రూ.15.05 కోట్ల బియ్యం సీజ్
### తెలంగాణ బియ్యం కోసం మహారాష్ట్ర సరిహద్దులో ప్రత్యేక దుకాణాలు
### అక్రమ మూలాలపై దృష్టి సారించని సివిల్ సప్లయ్

**హైదరాబాద్,డిసెంబరు 2ప్రభాతవార్త:** తెలంగాణలో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు నిఘా పెట్టినా అక్రమ రవాణాకు కళ్ళెం పడటంలేదు.జిపిఎస్ ట్రాకింగ్ అనేది కేవలం గుడ్డికుక్క కాపలాగా మారింది. అధికారులు బియ్యం అక్రమార్కుల మూలాలపై దృష్టిపెట్టకుండా కేవలం రోడ్డుపై అరుదుగా దొరికే బియ్యంపై మాత్రమే దృష్టిసారించారు. మహారాష్ట్రా సరిహద్దులలో తెలంగాణ బియ్యం కోసం ప్రత్యేకంగా వ్యాపారులు దుకాణాలు తెరిచి బియ్యం దందాను ప్రొత్సహిస్తున్నా పోలీసులు, పౌరసరఫరాశాఖ, రెవెన్యూశాఖ అధికారులనలో సమన్వయంతో పనిచేయడంలేదు. రెవెన్యూ సివిల్‌సప్లయ్,పోలీసులుశాఖలు సమన్వయంతో ఉంటే పూర్తిగా ఈ దందాను నిలువరించవచ్చు.దీనికి ఉదాహరణ వరంగల్ కమీషనరేట్ పరిధిలో జనవరి నెల నుంచి జూలై వరకు ప్రతి వారం మూడు నుంచి బియ్యం అక్రమ దందాను ఛేధించారు. వరంగల్‌లో 2023 జనవరి నుంచి డిసెంబరు వరకు బియ్యం అక్రమ రవాణకు సంబంధించి సంవత్సర కాలంలో 51కేసులు నమోదు చేసి 65 మందిని అరెస్టు చేసి 2,556క్వింటాళ్ళు బియ్యం స్వాధీనం చేసుకుంటే 2024 తొలి ఆరునెలలలో బియ్యం అక్రమ రవాణ చేసే 77 మంది అరెస్టుచేసి 4169 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. 2023లో స్వాధీనం చేసుకున్నదాని విలువ రూ.5.23కోట్లు అయితే తొలి ఆరునెలలోనే 1.02 కోట్లరూపాయల విలువగల బియ్యం స్వాధీనం చేసకున్నారు. పొరుగుననే ఉన్న కరీంనగర్‌లో ఈ సంవత్సరం 4140క్వింటాళ్ళ బియ్యం పట్టుకొని 109మందిపై కేసులు పెట్టారు 69వాహనాలలో రవాణచేస్తున్న85,11,440 రూపాయలవిలువగల బియ్యం పట్టుకొన్నారు. రాష్ట్రంలో పదకొండునెలలలో 52808క్వింటాళ్ళ బియ్యం పట్టుకున్నారు.వీటి విలువ రూ.15.05కోట్లు వుంటుంది. బియ్యం అక్రమంగా రవాణా చేసే 337వాహనాలు రాష్ట్రంలో పట్టుకున్నారు వాటి విలువ 26.09కోట్లరూపాయలు ఉంటుంది. సివిల్ సప్లయ్‌శాఖ కమీషనర్‌గా డిఎస్ చౌహాన్ బాధ్యతలు తీసుకొన్నాక పెద్ద ఎత్తున నిఘా పెంచారు. 132 ఎంఎల్ఎస్ 661 సిఎంఆర్ రైసుమిల్లులు, పాయింట్లను.605 చౌకధరల దుకాణాలను తనిఖీచేశారు. 6ఎ కేసులు 441పెట్టారు. 338 ఎఫ్ఐఆర్‌లునమోదుచేశారు. ఇంతచేసినా లక్షలమెట్రిక్ టన్నుల ప్రవాహం నల్లబజారుకు తరలిపోతూనే >>5

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.

-లావోసు

# పులులకు కొరవడుతున్న భద్రత!

వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యానికే పరిమితం కావడంతో కాకులుదూరని కీకారణ్యాలుగా పేరొందిన ఎన్నో అడవులు మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న పులులు, దుప్పులు, జింకలు, కణిజులు, అడవి పందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్ల బారినుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విధ్వంసం కారణంగా ఆహారం దొరకక జనారణ్యంలోకి వన్యప్రాణులు చొచ్చుకురావడం పెరిగిపోయింది. తెలంగాణలో గత నాలుగైదు రోజులుగా మళ్లీ పులుల సంచారం కలకలం రేపుతుంది. మహారాష్ట్ర అడవుల నుంచి వచ్చినట్టుగా భావిస్తున్న పెద్దపులి ఒకటి కొమరం భీమ్ జిల్లా గన్నారం అటవీప్రాంతంలో పత్తిచేలులో పనిచేసుకుంటున్న యువతిపై దాడిచేసి మెడకొరికి చంపింది. ఆ తర్వాత మరుసటి రోజు మరొక రైతుపై పులిదాడి జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆ అన్నదాతను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యమైన వన్యప్రాణుల్లోకెల్లా పెద్దపులి ఆకర్షణీయమైన జంతువు. పులి ధైర్యానికి, శక్తికి ప్రతీకగా చెప్తారు. ప్రపంచవ్యాప్తంగా పులులలో ఉన్న తొమ్మిది ఉపజాతుల్లో కాస్పియం, జావా, బాలి జాతులు ఇప్పటికే కనుమరుగయ్యాయి. బెంగాల్, సైబిరియా, సుమత్రా పులులు గుర్తింపు స్థాయిలో ఉన్నట్లు చెప్తారు. ఒకప్పుడు తూర్పు, దక్షిణ, ఆగ్నేయాసియా ప్రాంతమంతా విస్తరించి ఉన్న పులులు నేడు భారత్, రష్యా, నేపాల్, చైనా, బంగ్లాదేశ్, భూటాన్, మలేషియా, మయన్మార్, థాయిలాండ్, ఇండోనేషియా, కంబోడియా, లావోస్, వియత్నాం, తదితర దేశాలకే పరిమితమయ్యాయి. ఇరవై శతాబ్దం ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా లక్షకుపైగా ఉన్న పులుల సంఖ్య ప్రస్తుతం నాలుగువేలకు పడిపోయింది. ఇలాగే పరిస్థితి కొనసాగితే పులులు పూర్తిగా అంతరించే ప్రమాదం ఉందని, ఉన్న జాతులను గుర్తించి 2022 నాటికి రెట్టింపు చేయాలని 2010 రష్యాలో జరిగిన ప్రపంచ వ్యాఘ్ర సదస్సులో నిర్ణయించారు. అన్నింటికంటే చీతా సంతతి దాదాపు అంతరించే పరిస్థితికి చేరుకున్నది. దేశంలో 1952లో చివరిగా చీతా కన్పించిందని ఆ తర్వాత ఎక్కడా దాని జాడ లేకపోవడంతో అంతరించిన జాతిగా కేంద్రం ప్రకటించింది. ఇటీవల భారత్‌లో చీతాజాతిని అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టులో చీతాలో భాగంగాఆఫ్రికా నుంచి ఇరవై చీతాలను, మధ్యప్రదేశ్‌లోని కునోనేషనల్ పార్కుకు తీసుకువచ్చింది. అనారోగ్య కారణంగా కొన్ని, మరికొన్ని ఇతర కారణాలతో ఎనిమిది చీతాలు అసువులు బాశాయి. వాస్తవంగా చూస్తే మనదేశంలోనే ఒకప్పుడు అధిక చీతాలు నివసించే భారత్ వాటి అనుకూల ప్రదేశంగా కూడా చెప్తారు. కానీ ఇక్కడ వాటికి భద్రత కరవైంది. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశంలో దాదాపు నలభైవేలకు పైగా పులుల సంఖ్యఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. కానీ ఆ తర్వాత వేటకారణంగా క్రమేపీ తగ్గుముఖం పట్టాయి. ఆదిమానవుడి జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుకాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసమో కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్ట లభించినట్లు భావించేవారు. 1526నుండి 1857 వరకు వేట విల్లంబులతోనే జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో వేట మరింత సులభం అయింది. స్వాతంత్య్రం వచ్చినతర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. దీంతో 1972 ప్రాంతానికి పులులసంఖ్య కేవలం మూడువేలకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్ని జాతులు అంతరించిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగింది. వేటాడాన్ని నిషేధించడంతోపాటుపులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే 1973లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇరవైమూడు టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ఆ ప్రాజెక్టులపై ఇప్పటివరకు కొన్నివేల కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. వాస్తవానికి ప్రతి పులి జంట మూడేళ్లకు నాలుగు పులులను ఉత్పత్తి చేస్తుంది. అందులో సగం బతికినా ఈపాటికి వేలసంఖ్యలో సంతతి పెరగాల్సి ఉంది. కానీ పరిస్థితి అలా లేదు. దానికి వేటతోపాటు అడవుల నరికివేత, విధ్వంసం పులులకు ప్రాణసంకటంగా మారిం ది. పులికి వారానికి ఒక జంతుకావాలి. అంటే యేడాదికి యాభై నుండి అరవై జంతువులు అవసరం అవుతాయి. అంటే పులి తిరిగే ఆ ప్రాంతంలో కనీసం ఐదారువందల జంతువులు ఉండాలి. అడవులు అంతరించిపోతుండడంతో జింకలు, దుప్పులు లాంటిగిట్టలున్న జంతువులే పులికి ఆహారం. అవసరమయ్యే వన్యప్రాణులసంఖ్య తగ్గిపోతున్నది. ఆహారం దొరక్క జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. మరోకపక్క తుపాకుల తోనేకాకుండా క్రిమిసంహారకమందులతో ఆహారాన్ని కలిపి ఎరగా వేసి చంపే కార్యక్రమం కూడా మొదలుకావడంతో పులుల వధ సులభతరం అయింది. ఇప్పటికైనా పాలక పెద్దలు కళ్లుతెరవాలి. వన్యప్రాణుల రక్షణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే చట్టాన్ని సవరించి మరింత భద్రత కల్పించాలి.

మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినపుటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



ప్లినీ

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

# ప్రజావాక్కు



## మాటలకే పరిమితం!

రాష్ట్రముఖ్యమంత్రితాజాగా రేషన్ బియ్యం వ్యాపారులను వదలం అంటూ హెచ్చరిక జారీ చేశారు!ఏదైనా అక్రమాలుబయటపడిన సందర్భంలో ఇలాముఖ్యమంత్రి హెచ్చరికలు జారీ చేయడం, ప్రజలు నవ్వుకోవడం పరిపాటి అయింది! ఈహెచ్చరికల తంతు ఎన్నికల ముందు నుంచి జరుగుతూనే ఉంది! చర్యలు మృగ్యం! గత ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్1పరీక్షల్లో భారీ అవకతవకలు జరిగాయి, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సి.బి.ఐ. విచారణ జరిపిస్తామన్నారు. ఆరు నెలలు గడిచినా ఆ ఊసే ఎత్తడం లేదు! ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి కాకినాడ రేవులో అక్రమంగా రవాణా అవుతున్న బియ్యం విషయంలో అధికారయంత్రాంగంమొత్తం అక్రమవ్యాపారులతో కుమ్మక్కయ్యారని వాపోతుంటే ముఖ్యమంత్రి వ్యాపారులను వదలం అని ప్రకటన చేయడం చోద్యంగా ఉంది! ఇలా అయితే ప్రజా విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కేంద్ర ప్రభుత్వ సంస్థలపై నమ్మకం ఎలా?

కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ అయిన భారత సౌర విద్యుత్ సంస్థ(సెకి) ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వంలో చేసుకున్న అన్ని ఒప్పందాలను ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు బహిర్గతం చేయాలి. అందులో జరిగిన మోసాలు ప్రజలకు వివరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సెకి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ అయిన అదాని స్వప్రయోజనాల కోసం వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలతో కుమ్మక్కై విద్యుత్తు విక్రయ ఒప్పందాలు చేసుకునే వ్యాపార సంస్థలా మారింది. ఇతర సంస్థలచేవిద్యుత్తు తయారుచేయించి దాన్ని డిస్కంలకు అమ్ముతూ యూనిట్‌కు ఏడు పైసలు కమీషన్ తీసుకోవడం దారుణం.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు, ఎన్టీఆర్ జిల్లా

## దేవాలయాల అభివృద్ధి

తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి వేములవాడ వంటి దేవాలయాల అభివృద్ధిని సేవారంగం అభివృద్ధిగా చూడాలి ఈ దేవాలయాల అభివృద్ధి వల్ల సేవారంగం అబివృద్ధి చిన్న చిన్న వ్యాపారాల అభివృద్ధి సాధ్యం అవుతుంది. దీనికి ప్రధానమంత్రి విధి వ్యాపారుల బాసట పథకం జోడిస్తే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## యూనివర్సిటీలపై దృష్టి పెట్టాలి

విద్యార్థుల భవితకు యూనివర్సిటీలు మార్గదర్శకాలు. మరి నేడు కొన్ని యూనివర్సిటీలో అక్రమాలు చోటు చేసుకోవడం శోచనీయం. నగరంలో హిందీ మహా విద్యాలయలో అవకతవకలు జరిగాయని తెలిసింది. ఫలితంగా ఆ కాలేజీకి యుజిసి గుర్తింపు రద్దు చేసింది ప్రభుత్వం. ఉస్మానియా యూనివర్సిటీ కూడా ఆ కాలేజీకి తమ అనుసంధాన్ని తొలగించినట్టు ప్రకటించింది. విద్యార్థులు ఎంతో మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. మరి నేడు వారి పరిస్థితి ఏంటి? ఆ కాలేజీ చేసిన అక్రమాలకు విద్యార్థులు బలి అవ్వడం ఎంత వరకు సమంజసం. అలాగే ఇటీవలి కోటీలో మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది. ఇది ఎంతో గొప్పనిర్ణయం. కానీ ఆ యూనివర్సిటీకి యుజీసి గుర్తింపులేకపోవడం దురదృష్టకరం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## స్వర్ణాంధ్ర విజన్ 2047

దేశానికి స్వాతంత్య్రం వచ్చి2047కు నూరేళ్లు పూర్తి అవుతాయని, శతాబ్ది కాలంలో ఏం చేశామో గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం మనపై ఉందని ముగిసిన శాసనసభ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి టెక్నాలజీ అంటే ప్రాణం. తాజాగా స్వర్ణాంధ్ర విజన్2047ని తమ ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకున్న ఆయన ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీ, 43వేల డాలర్ల కంటేఎక్కువ తలసరిఆదాయం ఉన్న రాష్ట్రంగా మార్చాలనుకుంటున్నారు. 2047 నాటికి తలసరి ఆదాయంలో ఏపీ నెంబర్ వన్ కావాలన్న రాష్ట్రముఖ్యమంత్రి లక్ష్యం అభినందనీయం.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## భారత్‌తో సత్సంబంధాలు

బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హిందువులపై అరాచకాలు మరింత అధికమయ్యాయి. వీటిని ప్రతిఘటిస్తూ శాంతియుతంగా పోరాటాన్ని సాగిస్తున్న ఇస్కాన్ అయిన చిన్మయి కృష్ణదాస్ ను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆర్.ఎస్.ఎస్. జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హోసబలే బంగ్లా ప్రభుత్వానికి విన్నవించారు. భారత ప్రభుత్వం కూడా ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ కృష్ణదాస్‌ను వెంటనే విడుదల అయ్యే ప్రయత్నం చేయాలి. ఏ ప్రభుత్వం ఏర్పడినా భారత్‌తో సత్సంబంధాలు నెరపాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చెరకు రైతుల రాయితీలపై వివక్ష దేనికి?

**మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా తక్కువ ఇస్తూ రైతాంగాన్ని దోచుకుంటున్నారు. సకాలంలో డబ్బులు ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి వేలాదిరూపాయలు రైతులకు బకాయిలుపెట్టారు. ప్రస్తుతం 5వేలకోట్ల దాక రైతులకు చెల్లించాల్సిన బకాయిలున్నాయి. కేంద్రప్రభుత్వం రైతాంగా నికి మిల్లు ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకోకుండా మిల్లు యజమానుల ప్రయోజనాల కోసం తానే హామీ ఉండి వేలాది కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు ఇప్పించింది. రైతాంగం మాత్రం అప్పుల్లో కూరుకుపోయారు.**

బొల్లిముంతసాంబశివరావు

రైతాంగ ప్రయోజనాలను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించకపోవటం, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెంచటం, ఎరువుల ధరల నిర్ణయ అధికారం ఎరువుల కంపెనీలకే ఇవ్వటం, పోషకాలను బట్టి ఎరువుల సబ్సిడీ ఇవ్వటం, ధాన్యసేకరణ నుంచి ఎఫ్సిఐని తప్పించటం, వ్యవసాయరంగంలోకి బహుళజాతి సంస్థలకు అవకాశం కల్పించటం, ల్యాండ్టైటిల్యాక్టేరుతో భూముల సర్వేచేయించి కార్పొరేట్లకు భూములు కట్టబెట్టటం, రైతుల మోటార్లకు కరెంట్మీటర్లు బిగించమని రాష్ట్రాలకు చెప్పటం లాంటి చర్యలు ఇప్పటికే అమలుచేసింది. తాజాగా చెరకు రైతులకు ప్రయోజనంగా ఉన్నవాటిని ఉపసంహరిస్తూ ఆర్డర్జారీ చేసింది. కేంద్రప్రభుత్వ విధానాల వల్ల చెరకు రైతాంగం తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఆ సంక్షోభం ఇంకా ఎక్కువ అయ్యేలా కేంద్రంలోని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ 1966 షుగర్ (నియంత్రణ) ఆర్డర్మరియు 2018 నాటి చక్కెర నియంత్రణ ఆర్డర్ను కలిపి దిషుగర్ (నియంత్రణ) ఆర్డర్ 2024 ముసాయిదాను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఉత్పత్తిప్రక్రియలో సాంకేతిక పురోగతి, పరిశ్రమలో మార్పులను పేర్కొంటూ 2024 ముసాయిదా విడుదల చేసినట్లు చెప్పింది. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపొందటానికి పంచదార రికవరీ రేటును8.5 నుంచి 10కి కొత్త ముసాయిదాలో పెంచటం జరిగింది. భారతదేశంలో రికవరీ రేట్రీడింగ్ను సక్రమంగా తెలిపే మిషన్లులేని కారణంతోపాటు, రికవరీని పెంచే నాణ్యమైన విత్తనం అందకపోవటం వల్ల కొత్తముసాయిదాలో పేర్కొన్న 10 రికవరీ రేటురాని పరిస్థితుల్లో రైతులు మద్దతు ధర పొందలేరు. దేశంలో పంచదార రికవరీ 9కి మించి ఎప్పుడు రాలేదు. 2024 నవంబర్ మొదటివారంలో 8.82 మాత్రమే ఉంది. బ్రెజిల్లాంటి కొన్నిదేశాల్లో 11 నుంచి 14పైగా పంచదార రికవరీ వస్తుంది. షుగర్( నియంత్రణ)ఆర్డర్ 1966 లోని సెక్షన్5ఎ, చక్కెర మిల్లుల ద్వారా వచ్చే లాభాల నుండి అదనపు ధరవాటా పొందేందుకు రైతులకు వీలు కల్పించింది. ఇప్పుడు ఆ నిబంధన తొలగించటంతో లాభాలను పంచకుండా తప్పించుకుంటున్న మిల్లులకు వరంలా దొరికింది. ప్రభుత్వం ప్రకటించిన ధరతోపాటు, రాష్ట్రప్రభుత్వాలు అదనంగా సలహా(ఎస్ఏపీ) ధరను ప్రకటించటానికి 1966 ముసాయిదాలో వీలుకల్పించిన నిబంధనను కూడా కేంద్రప్రభుత్వ కొత్త ఆర్డరు ముసాయిదా తొలగించింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక మరికొన్ని రాష్ట్రాలు 2 నుండి5 వందల వరకు సలహాధరను ప్రకటిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కొన్నిసంవత్సరాలు 200 సలహాధరను ప్రకటించింది. కొత్తషుగర్ (నియంత్రణ) ఆర్డరు ప్రకారం రాష్ట్రాలు సలహాధరను ప్రకటించలేవు. చక్కెర మిల్లులు బ్యాంకుల్లో తనఖా పెట్టిన పంచదార అమ్ముకోవటానికి కేంద్రప్రభుత్వ అనుమతి తప్పక కొత్త ముసాయిదాలో పేర్కొన్నారు. ఫలితంగా చెరకు కొనుగోలు చేసిన 14రోజులలోపు మిల్లులు డబ్బులు చెల్లించాలన్న నిబంధన నిరుపయోగంగా మారింది. రైతులకు డబ్బులు ఎప్పుడు చెల్లించాలన్న అధికారం మిల్లులకుదక్కింది. చెరకు విక్రయ డబ్బులు పొందటానికి మిల్లర్ల దయపై రైతులు ఆధారపడాల్సి వస్తుంది. ప్రపంచంలోని 195దేశాల్లో 124దేశాలు చెరకు పండిస్తున్నారు. భారతదేశంలో 50 లక్షల ఎకరాల్లో చెరకు సేద్యం జరుగుతున్నది. చక్కెర



తయారీ పరిశ్రమలకేకాకుండా, కాగితం, మద్యం, పశువుల దాణా, రసాయనాల తయారీకి ముడిపదార్థాల ఉత్పత్తిని చెరకు సేద్యం అందిస్తుంది. ఎకరాకి సగటు దిగుబడి30 టన్నులు వస్తుంది. ఎకరాకు సేద్యానికి అన్నిరకాల సేద్యపు ఖర్చు లక్షదాకాఉంది. కౌలురైతుకు అదనంగా మరో20 వేలు ఖర్చుగాపెట్టాలి. నీతి అయోగ్ నివేదిక ప్రకారం దేశంలోని వ్యవసాయ పరిశ్రమల్లో చక్కెరపరిశ్రమ రెండవ పెద్ద పరిశ్రమ. చక్కెర ఉత్పత్తిలో బ్రెజిల్ మొదటిస్థానంలో ఉండగా, భారత్ రెండవస్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్లో5.60 లక్షల ఎకరాల్లో రైతులు చెరకుసాగుచేస్తున్నారు. దేశంలో లక్షలాది రైతుకుటుంబాలకు జీవనోపాధిగా ఉండి, ఎందరికో ఉపాధికల్పిస్తూ, పెద్దమొత్తంలో విదేశీమారకద్రవ్యాన్ని దేశానికి అందిస్తున్న చెరకు రైతాంగం ఎడలకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా చెరకు సేద్యం నేడు తీవ్రసంక్షోభంలో ఉంది. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరచెరకు రైతులకు ఏమాత్రంమేలుచేయ లేదు. దిగుబడి ఎకరాకు30 టన్నులు. ప్రభుత్వం చెప్పే క్వింటాల్ చెరకు ఉత్పత్తిఖర్చు157 రూపాయలు. వాస్తవ ఖర్చు305 రూపాయలు. కేంద్రంప్రకటించినక్వింటాల్ మద్దతుధర350 రూపాయలు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వాస్తవ ఖర్చుపై 50 పెంచితే 450ప్రకటించాలి. 10పంచదార రికవరీ వచ్చేచెరకుకి మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంది. అంతకన్నా తక్కువ రికవరీ వస్తే తగ్గినదాని ప్రకారం మద్దతుధరలో కోతపడుతుంది. మద్దతుధరప్రకారం 30 క్వింటాళ్లు వచ్చిన రైతుకు లక్షా, ఐదువేల ఆదాయం వస్తుంది. ఈ ఆదాయం సొంతభూమి రైతులకు ఖర్చులకు సరిపోవటం లేదా నామమాత్రపు మిగులుఉంటుంది. కౌలుకు రెతులకు పెట్టుబడి కూడా రాదు. టన్నుచెరకుద్వారా280 కిలోల పంచదార లభిస్తుంది. కేజీ30 చొప్పున 8680 రూపాయలు వస్తుంది. మద్దతుధర ప్రకారం టన్ను చెరకు ద్వారా రైతుకు లభించేది 3500 రూపాయలు. మిల్లు యజమానులకు మిగులుతున్నది 5,180 రూపాయలు. ఎకరం చెరకుపైన మిల్లుయజమాని 1,60,580 రూపాయలు మిగులు పొందుతాడు. ఫ్యాక్టరీ ఖర్చుల కింద 50 వేలు తీసేసినా లక్షకుపైగా మిగులుతుంది. దేశంలో 453 చక్కెర మిల్లులుంటే, వాటిల్లో 252 సహకార రంగంలో, 67 ప్రభుత్వరంగంలో ఉంటే, 134 ప్రైవేట్ రంగంలోఉన్నాయి. సహకార, ప్రభుత్వపంచదార మిల్లును ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా వాటిని మూసివేయటం లేదా అమ్మివేయటం చేస్తున్నది. చెరకు రంగమంతా నేడు ఎక్కువగా ప్రైవేట్ పరిశ్రమల చేతుల్లోఉంది. రైతులు, ప్రైవేట్ మిల్లులకే 90శాతం చెరకు విక్రయిస్తున్నారు. మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా తక్కువ ఇస్తూ రైతాంగాన్ని దోచుకుంటున్నారు. సకాలంలో డబ్బులు ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి వేలాదిరూపాయలు రైతులకు బకాయిలుపెట్టారు. ప్రస్తుతం 5వేలకోట్ల దాక రైతులకు చెల్లించాల్సిన బకాయిలున్నాయి. కేంద్రప్రభుత్వం రైతాంగానికి మిల్లు ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకోకుండా మిల్లు యజమానుల ప్రయోజనాల కోసం తానే హామీ ఉండి వేలాది కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు ఇప్పించింది. రైతాంగంమాత్రం అప్పుల్లో కూరుకుపోయారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా చెరకు సేద్యం నష్టదాయకంగా మారటంతో చెరకు సేద్యంఎడల రైతుల్లో విముఖత ఏర్పడి లక్షలాది ఎకరాల్లో సాగువిస్తీర్ణం తగ్గింది. ఫలితంగా 2022లో పంచదార ఉత్పత్తి 328.7లక్షల టన్నులుండగా 2023 నాటికి 311లక్షల టన్నులకు తగ్గింది. సేద్యాన్ని నష్టదాయకంగా మార్చి రైతాంగం సాగు నుండి తప్పుకునేలాచేసి, చెరకు పంటను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి, పంచదారను విదేశాల నుంచి కేంద్రం దిగుమతి చేసుకోనుంది. ఇప్పటికే మూడు లక్షల టన్నులు దేశంలోకి దిగుమతి అయ్యింది. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా యావన్మంది చెరకు రైతులు ఉద్యమించాలి. 2924 షుగర్ (నియంత్రణ) ఆర్డర్ ముసాయిదాను ఉపసంహరించాలని, టన్నుకు చెరకుకు 4,775రూపాయల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేయాలి. ●

# నిశ్శబ్ద విపత్తుగా మారుతున్న ప్యాకెట్ ఫ్రూట్ జ్యూస్!

డా బుర్ర మధుసూదన్ రెడ్డి

బహుళజాతి కంపెనీలు సువిశాల మాల్స్ ఏర్పాటు చేసి, ఆకర్షణీయ ప్రకటనలు కుమ్మరించి యువతను బుట్టలో వేసుకొని తమ ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్‌ను అమ్ముకోవడంతో నేడు ప్రజారోగ్యం గాల్లో దీపం అవుతున్నది. లవణాలు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న చిప్స్, కుర్‌కురే లాంటి ప్యాకెట్లతో పాటు పలు రకాల నిల్వ ఉంచిన పండ్ల రసాల ప్యాకెట్లు కూడా వినియోగదారుల ఆరోగ్యాన్ని మరో నిశ్శబ్ద విపత్తు వలె హరిస్తున్నాయి. దీనికి రుజువుగా తాజాగా విడుదలైన శాస్త్రవేత్తల అధ్యయన నివేదికలు నిలుస్తున్నాయి. రోజుకు పలు సార్లు కాఫీ సేవించినా, రెడీమేడ్ ప్రాసెస్డ్ ప్యాకెట్ పండ్ల రసాలు లేదా ఫిజ్జీ డ్రింక్స్ అతిగా సేవించినా తీవ్రమైన అనారోగ్యాలు, ప్రాణాపాయం కూడా కలగవచ్చని తాజాగా విడుదలైన ఇంటర్‌స్ట్రోక్ రిసెర్చ్ ప్రాజెక్ట్ శాస్త్రవేత్తల బృందం అధ్యయనాలు స్పష్టం చేయడం రానున్న ప్రమాదానికి హెచ్చరికగా తీసుకోవాలి. ఒక వ్యక్తి దినసరి సగటున రోజుకు నాలుగు సార్లు కాఫీ సేవిస్తే 37 శాతం స్ట్రోక్ (పక్షవాతం) ముప్పు అవకాశాలు పెరుగుతాయని తేలింది. ఇలాంటి ఫ్రూట్ జ్యూస్ లేదా కాఫీలకు బదులు స్వచ్ఛమైన నీటిని సేవిస్తే ఉత్తమ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. శీతల పానీయాలతో 22 శాతం, ప్యాకెట్ పండ్ల రసాలతో 37 శాతం వరకు స్ట్రోక్ అవకాశాలు పెరగడం కూడా గమనించారు. బ్లాక్ టీ చప్పరిస్తే 1829 శాతం స్ట్రోక్ అవకాశాలు తగ్గుతాయని కూడా సలహా ఇస్తున్నా పెద్ద అంతర్జాతీయ శాస్త్ర బృంద అధ్యయనం ప్రకారం మెదడుకు రక్తప్రసరణ పూర్తిగా జరగనప్పుడు లేదా ఆగిపోయినప్పుడు ఇస్కిమిక్ స్ట్రోక్ లేదా మెదడులో రక్తం గడ్డకట్టినప్పుడు మెదడు కణజాలం దెబ్బతిని హెమరేజిక్ స్ట్రోక్ వస్తుందని అంటున్నారు. 27 దేశాలకు చెందిన 27,000 మందిని



ఎంపిక చేసుకొని అతి పెద్ద అంతర్జాతీయ అధ్యయన సంస్థ అధ్యయనం చేయడంతో వీరిలో 13,500 మంది తొలి స్ట్రోక్ అనుభవించారని తేలింది. ప్రాసెస్డ్ ఫ్రూట్ ఫిజ్జీ డ్రింక్స్‌లో కృత్రిమ షుగర్స్, ఎక్కువ కాలం నిలువ ఉండడానికి వాడే ప్రిజర్వేటివ్స్ అధిక మోతాదులో ఉంటాయని, ఈ రసాలను రోజుకు రెండు లేదా అంత కన్న ఎక్కువ సార్లు సేవిస్తే 22–37 శాతం స్ట్రోక్ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి పానీయాలను మహిళలు సేవిస్తే ప్రమాదం మరింత అధికంగా ఉంటుందని కూడా స్పష్టం చేస్తున్నారు. రోజుకు 7 గ్లాసుల నీరు తాగితే రక్తం గడ్డ కట్టడం వల్ల వచ్చే స్ట్రోక్స్ తగ్గుతాయని కూడా సలహా ఇస్తున్నారు. రోజుకు 3 నుంచి 4 కప్పుల బ్లాక్ టీ తాగిన వారిలో 29 శాతం స్ట్రోక్ అవకాశాలు తగ్గుతాయని, అదే విధంగా రోజుకు 3 నుంచి 4 కప్పుల గ్రీన్ టీ సేవిస్తే 27 శాతం స్ట్రోక్ అవకాశాలు తగ్గుతాయని తేలింది. టీలో పాలను కలిపినపుడు ఆరోగ్య ప్రయోజనాలు తగ్గుతాయని కూడా తేల్చారు. నీటిని క్రమం తప్పకుండా రోజంతా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని కూడా సలహా ఇస్తున్నారు. శీతల పానీయాలు, నిలువ ఉంచిన రెడీ మేడ్ ప్యాకెట్ పండ్ల రసాలు, కాఫీ, పాలతో కూడిన టీల వాడకాన్ని తగ్గిస్తే ఉత్తమమని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పండ్ల రసాల్లో తాజాగా మార్కెట్‌లో లభించే సీజనల్ ఫ్రూట్స్‌ను నేరుగా తీసుకోవడం లేదా ఇంట్లోనే వాటి రసాలను తయారు చేసుకొని వెంటనే సేవించడం అత్యుత్తమ మార్గమని గమనించాలి. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆహారపు అలవాట్లే ఆరోగ్యానికి పునాదులని గమనించి ఉత్తమమైన జీవన విధానంతో నిండు నూరేళ్లు చురుకుగా జీవితాన్ని కొనసాగించడానికి ఉపకరించే సమతుల పోషకాహారం తీసుకుంటూ, పిల్లలు/యువతకు మార్గ నిర్దేశనం చేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడదాం, యువ భారతాన్ని వికసిత్ భారత్‌గా మార్చుదాం. ●

# వాహనాల స్క్రాప్ పాలసీ కఠిన తరం చేయాలి



మేకిరి దామోదర్

మానవులు మెరుగైన పర్యావరణ పరిస్థితుల్లోనే శారీరకంగా, మానసికం గా, ఆరోగ్యంగా ఉంటేనే దేశాభివృద్ధికి తోడ్పడుతారు. ఆధునిక నాగరికత, టెక్నాలజీ సమాజ, పర్యావరణహితాన్ని కోరుకోవాలి. వ్యక్తిగత సౌలభ్యం, సౌక ర్యం కోసమో ఉమ్మడి బాధ్యతలు విస్మరిస్తున్న తీరును చూస్తున్నాం. కాలం చెల్లిన వాహనాలతో వాయు కాలుష్యం, ఫిట్నెస్ లేక జరుగుతున్న ప్రమాదాల ఎన్నో. మన ఆర్థిక స్తోమ తను బట్టి నూతన వాహనాలను ప్రయాణ సౌలభ్యం కోస మో, సమయం ఆదా కోసమో సౌకర్యవంతమైన ప్రయాణం కోసమో బైకులు, కార్లు, ఆటోలు, ఫోర్‌వీల్స్, సిక్స్‌వీల్స్ తదితర వాహనాలను రవాణా కోసం కొనుగోలు చేస్తుం టాం. ఇలా మనం కొత్త వాహనం కొన్నప్పుడు రవాణాశాఖ 15 సంవత్సరాలకే అనుమతిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తుంది. తరువాత కూడా తిరగాలంటే రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలి. ఫిట్‌గానే ఉందా! లేదా? నిర్ధారించి రవాణాశాఖ అనుమతిస్తుంది. 15ఏళ్లు దాటిన వాహనాలకు ఫిట్నెస్‌తగ్గి ప్రమాదాలకు ఆస్కారం అధికంగా ఉంటుంది. వీటి నుండి పొగ అధికంగా వస్తూ పర్యావరణంపై తీవ్రప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో జీవితకాలం దాటిన బండ్ల(వాహనాల)కుఫిట్నెస్ పరీక్షలతో పాటు గ్రీన్ టాక్స్‌ను రవాణాశాఖ విధిస్తుంది. పేరుకు నిబంధనలు ఉన్నా ఇలాంటి వాహనాలను తనిఖీలు చేయడం లేదు, రోడ్లపై యధేచ్ఛగా తిరుగుతున్నాయి. ఫిట్నెస్ సమస్య, కాలుష్యం అధికంగా వెదజల్లే కాలం చెల్లిన వాహనాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో కూడిన (జిహెచ్ఎంసి) పరిధిలో 23,86,641అంటే 57శాతానికి పైగా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల నుంచి బయటపడడానికి ఈమధ్య రవాణాశాఖ 'స్క్రాప్ పాలసీ'ని తీసుకువచ్చింది. కాలం చెల్లిన వాహనాన్ని ఇస్తే కొత్త బండి జీవిత పన్ను, త్రైమాసిక పన్నుపై నిర్ణీత శాతం మినహాయింపు ఇస్తామని పేర్కొంది. అయితే ఈ తుక్కు విధానం స్వచ్ఛందమేనట. ఇలాంటి వాహనాలతో తలెత్తే సమస్యను వీలైనంత తగ్గించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని తెలుస్తోంది. 15ఏళ్లు దాటిన వాహనాల్ని రోడ్లపై తిరగనీయకుండా ప్రత్యేక విధానం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన (ఏఎంవిఐ)ల నియామకపత్రాల పంపిణీ కార్యక్రమాలు చెప్పారు. కాలం చెల్లిన వాహనాల



విషయంలో ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానంఉందో సాధకబాధకాలు ఏంటో అన్న విషయంపై దృష్టి పెట్టనున్నట్లు రవాణా శాఖలో కీలక అధికారులు అంటున్నారు. గ్రీన్స్‌టాక్స్ పెంచడంతో సహా పలు ఇతర ప్రతిపాదనలపై చర్చిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. అన్ని రకాలవి కలిపి అక్టోబర్ ఆఖరి నాటికి ఏకంగా 41.86లక్షల వాహనాల జీవితకాలం ముగిసింది. ఇందులో ద్విచక్ర వాహనాలే ఏకంగా 31.36లక్షలు(75.38)ఉన్నాయి. ఆ తర్వాత అన్నిరకాల కార్లు కలిపి 5,53,777 ఉన్నాయి. రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో నిత్యం 20మంది చనిపోతున్నారు. ఈ ప్రమాదాల్లో ఫిట్‌నెస్ లేని వాహనాల ప్రభావం కూడా ఉంది. ఈ నేపథ్యంలో 15ఏళ్లు దాటిన వాహనాల విషయంలో ప్రభావంతంగా ఉండేలా తాజాగా నూతన విధానం తీసుకుని రావడంపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించింది. ఈ పరిణామం అభినందనీయమే అయినప్పటికీ రవాణా వాహనాలు సాధారణంగా ఎనిమిదేళ్ల వరకే ఫిట్‌గా ఉంటాయి. కానీ రాష్ట్రంలో ఏకంగా 4.15లక్షల రవాణా వాహనాలు 15ఏళ్లు దాటినా రోడ్ల పైన తిరుగుతున్నాయి. రవాణా వాహనాలు 15 ఏళ్లు దాటినవి ఆటో రిక్షాలు: 1,14,933, కాంట్రాక్టు క్యారేజీలు 4,375, బడి, కళాశాల బస్సులు 5,824, గూడ్స్‌క్యారేజీలు 1,81,387, మ్యాక్స్ క్యాబులు 4,609, మోటార్ క్యాబ్లు 24,111, ప్రైవేట్‌సర్వీస్ వాహనాలు 1,542, ఇతర వాహనాలు4,683, స్టేజి క్యారేజీలు 6,869, ట్రాక్టర్లు, ట్రైలర్లు 66,787, జీవితకాలం దాటినవి రవాణా వాహనాలు, 4,15,131, వ్యక్తిగత వాహనాలు 37,71,606, ఇక 15ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు ఆటో రిక్షాలు 1,026, కార్లు 5,25,057, మోటార్ సైకిల్ 31,36,599, ఇతర వాహనాలు, 24.904ట్రాక్టర్లు, ట్రాలర్లు 84,020. ఇలా జీవితకాలం దాటిన, 15ఏళ్లు దాటిన వాహనాలపై కాలయాపన చేయకుండా కాలం చెల్లిన వాహనాలు రోడ్లపై తిరగకుండా గ్రీన్‌టాక్స్ పెంపుతోసహా కాలం చెల్లిన వాహనాల 'స్క్రాప్ పాలసీ' ప్రతిపాదనలు కఠినతరం చేయాల్సిన అవసరంఉంది. మనిషి వస్తు వినిమయ ప్రపంచంలో జీవిస్తున్నప్పటి వాటి జీవితకాల పరిమితి మేరకే వాడుకోవాలి. అంతకంటే ఎక్కువకాలం వాడుకుంటే సభ్యసమాజానికి, పర్యావరణానికి పూడ్చలేని నష్టం చేసినవారవుతారు. నిజ జీవితంలో బాధ్యతగా ఉండటం ప్రధాన కర్తవ్యంగా భావించాలి. కానీ చాలామంది ఇతరుల బాధ్యతలను గుర్తుచేస్తారు. కానీ ఎవరి బాధ్యతలను వారు తూ.చ తప్పకుండా అమలు చేయాలనే సోయి చాలా అవసరం. ఈ నిర్ణయం వల్ల పర్యావరణంలో కాలుష్యాన్నితగ్గించడం. అలాగే ప్రతినిత్యం జరిగే ఫిట్నెస్‌లేని వాహనాల ప్రమాదాలకు అడ్డుకట్ట వేయబడుతుంది. ఈ మానవ నిరక్ష్యానికి తోడు ప్రభుత్వాల ఉదాసీనత వీడి వెంటనే పాలకులు, పాలితులు కట్టుదిట్టమైనకార్యాచరణతో కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైన తిరగకుండా ఉంటేనే సమాజ పర్యావరణ హితాన్ని కోరుకున్న వారవుతారు. ●

## మర్రి చెన్నారెడ్డికి సీఎం రేవంత్ ట్విట్టర్ వేదికగా నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు2:** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ నాయకుడు, మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఘన నివాళి అర్పించారు. ట్విట్టర్ వేదికగా ఆయన నివాళులు అర్పించారు.

## లారీ దూసుకెళ్లిన ఘటనపై సీఎం దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు2:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు స్టేజ్ వద్ద కూరగాయలు అమ్ముకునే వారిపైకి లారీ దూసుకెళ్లిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## పేదల ఇంట విద్యుత్తు వెలుగుల సంకల్పం సత్ఫలితాలనిస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 2:** పేదల ఇంట విద్యుత్తు వెలుగులు నింపాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలనిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకంపై సోమవారం ఆసక్తికర ట్వీట్ చేశారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రసుగా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని పేర్కొన్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 10.52 లక్షల కుటుంబాలు గృహజ్యోతి పథకం కింద ప్రయోజనం పొందు తున్నారని తెలిపారు. ఈ పరిణామం హర్షణీయమని పేర్కొన్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే గృహా లకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తును ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిన విషయమే. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆ మేరకు కుటుంబాలపై భారం తగ్గిందని ఆయన అన్నారు.

## కాలేజ్ హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య



**హైదరాబాద్ (కొంపల్లి), డిసెంబరు 2, ప్రభాతవార్త:** కాలేజ్ హాస్టల్‌లో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. బాచుపల్లిలోని ఓ కాలేజీ హాస్టల్‌లో ఈ ఘటన జరిగింది. విద్యార్థిని ఎంపిసి సెకండ్ ఇయర్ చదువుతున్న ప్రజ్ఞారెడ్డిగా గుర్తించారు. ఆమె స్వస్థలం నిజామాబాద్. అయితే తోటి విద్యార్థులు ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు విద్యార్థిని మృతిపై కాలేజ్ యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మరోవైపు విద్యార్థిని ప్రజ్ఞారెడ్డి మృతి పట్ల విద్యార్థి సంఘాలు కళాశాల వద్దకు చేరుకుని ధర్నా చేపట్టాయి. ఈ క్రమంలో కాలేజీ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో విద్యార్థి సంఘాలు కళాశాల ఫర్నిచర్‌ను కూడా ధ్వంసం చేశారు.

## కన్నడ సినీనటి శోభిత మృతదేహం కుటుంబసభ్యులకు అప్పగింత

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), డిసెంబరు 2, ప్రభాతవార్త:** అనుమానస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడిన మృతి చెందిన కన్నడ సినీ, టివి నటి శోభిత(32) మృతదేహానికి ఉస్మానియా మార్చురీలో సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. ఆమె స్వస్థలమైన బెంగళూరు తీసుకువెళ్లారు. ఫోరెన్సిక్స్ వైద్యులు యాదయ్య నేతృత్వంలో శవపరీక్ష నిర్వహించారు. కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలోని సి బ్లాకులో శోభిత ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడిన విషయం తెలిసిందే. విషయం తెలియగానే బెంగళూరు నుంచి ఆమె ముగ్గురు అక్కలు, తమ్ముడు, ఇతర కుటుంబసభ్యులు ఉస్మానియా మార్చురీకి చేరుకున్నారు. తుక్కుగూడలోని భర్త, సుధీర్‌రెడ్డి, బాబాయి నాయిని బుచ్చిరెడ్డి, చింతల వెంకట రెడ్డి ఇతర కుటుంబసభ్యులు మార్చురీకి చేరుకున్నారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

### 70 శాతం విద్యార్థులు ఫీజు చెల్లింపు

### అపరాధ రుసుంతో జనవరి 2, 2025 వరకు అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి నేటి(మంగళవారం)తో గడువు ముగియనుంది. ఇప్పటి వరకు సుమారు 70 శాతం మంది విద్యార్థులు ఫీజు చెల్లించినట్టు తెలుస్తోంది. నేటితో ఫీజు గడువు ముగుస్తున్నప్పటికీ.. అపరాధ రుసుంతో జనవరి 2, 2025 వరకు అవకాశం కల్పించారు. ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించడానికి నవంబర్ 5న షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసింది. నవంబర్ 26 వరకు గడువు ఉండగా.. దానిని కాస్త డిసెంబర్ 3 వరకు పొడిగించారు. నేటితో అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించడానికి గడువు ముగియనుంది. అపరాధ రుసుం రూ. 100తో డిసెంబర్ 4 నుంచి 10వరకు, రూ. 500తో డిసెంబర్ 11 నుంచి 17 వరకు.. రూ. 1000తో డిసెంబర్ 18 నుంచి 24 వరకు అవకాశం కల్పించగా.. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 25 నుంచి జనవరి 2, 2025 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఫీజు చెల్లించినట్టు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 5న షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు కూడా రాష్ట్రంలోని సుమారు 250 మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీలకీ ఇంటర్ బోర్డు 2024-25 సంవత్సరంలో అనుబంధ గుర్తింపును ఇవ్వలేదు. ఆయా కాలేజీల్లో సుమారు 80 వేల నుంచి లక్ష మంది వరకు విద్యార్థులు చదువుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. వారు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజును ఎలా చెల్లిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం ఇప్పటి వరకు మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

## నేడు కావేరి గోదావరి అనుసంధానంపై వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** జాతీయ నీటి అభివృదిదన సంస్థ పాలక మండలి సమావేశం మంగళవారం మధ్యాహ్నం మూడుగంటలకు భారత ఉపఖండం రాజధాని న్యూఢిల్లీలోని శర్మ శక్తిభవన్‌లో విడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తారు. కావేరి గోదావరి నదుల అనుసంధానంపై ఈ సమావేశం జరుగుతుంది. ఇప్పటి వరకు గోదావరి కావేరి నదుల అనుసంధానం కోసం 73 పాలకమండలి సమావేశాలు జరిగాయి. మంగళవారం నాటి సమావేశం 74వదని నీటిపారుదలశాఖ వర్గాలు తెలిపాయి.

## నేటి కెఆర్‌ఎంబి సమావేశం వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం మంగళవారం జరుగాల్సినది వాయిదా వేస్తూ కెఆర్‌ఎంబి చైర్మన్ డిఎం రాయపురి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇఎన్‌సి, సిబ్బంది కృష్ణా ట్రిబ్యునల్ ముందు హాజరుకావడానికి ఢిల్లీకి వెళుతున్న కారణంగా డిసెంబరు 8 తరువాత ఎప్పుడైనా ఈ మీటింగ్ పెట్టుకోవాలని రాయపురిని అభ్యర్థించారు. నవంబరు 19న ఈ మిటింగ్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే తెలంగాణ అభ్యర్థనను పురస్కరించుకొని వాయిదా వేశారు.

# ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ మృతదేహాలను భద్రపరచాలి

### హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు నక్సలైట్ల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ ఎన్‌కౌంటర్‌పై పౌర హక్కుల సంఘం నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఏటూరు నాగారం ఎన్‌కౌంటర్ బూటకమని, పోలీసులు ముందుగానే మావోయిస్టులను అరెస్టు చేసి, ఆ తరువాత విష ప్రయోగం చేసిన తరువాత స్పృహ కోల్పోయిన తరువాత చిత్రహింసలకు గురి చేసి, ఆ తరువాత కాల్చిచంపారని పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ విచారణ జరిగింది. చనిపోయిన నక్సలైట్ల ఒంటిపై తీవ్రంగా గాయాలు న్నాయని ఆయన హైకోర్టుకు తెలిపారు. చనిపోయిన నక్సలైట్ల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు కూడా చూపించడం లేదని ఆయన తెలిపారు. జాతీయ మానవ హక్కుల సంఘం నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల దారుణంగా వ్యవహరించారని లక్ష్మణ్ వివరించారు. దీనిపై ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. భద్రతతో నక్సలైట్ల మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని, పోస్టుమార్టం ప్రక్రియ అంతా వీడియో తీశారని ఆయన తెలిపారు. హక్కుల సంఘం ఆరోపణలు సత్యదూరమని ఆయన ఖండించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత నక్సలైట్ల మృతదేహాలను భద్రపరచాలని, వారి బంధువులకు చూపాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పౌర హక్కుల సంఘం దుష్ప్రచారం

### డిజిపి జితేందర్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్‌పై పౌర హక్కుల సంఘం నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని డిజిపి జితేందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం సాయంత్రం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏటూరు నాగారంలో గత నెల 21వ తేదీన ఇద్దరు ఆదివాసీ యువకులను నక్సలైట్లు ఇన్‌ఫార్మర్ల పేరిట దారుణంగా హత్య చేశారని, ఈ నేపథ్యంలోనే పోలీసులు ఆ ప్రాంతంలో మరిన్ని ఘటనలు జరగ కుండా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున ఆత్మరక్షణ కోసం ఆయుధాలతో నక్సలైట్లు పోలీసులపై కాల్పులు జరిపారని, ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చిందని డిజిపి తెలిపారు. ఈ కాల్పుల్లో ఏడుగురు నక్సలైట్లు చనిపోయారని ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నక్సలైట్లపై పోలీసులు ముందుగానే విష ప్రయోగం చేశారని, వారు అన్నం భోజనంలో విషం కలిపి స్పృహకోల్పోయిన తరువాత కాల్చి చంపారని పౌర హక్కుల సంఘం నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని డిజిపి జితేందర్ వెల్లడించారు. అలాంటి దుష్ట సంస్కృతి పోలీసులకు లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నక్సలైట్ల మృతదేహాలకు హైకోర్టు, జాతీయ మానవ హక్కుల సూచనల మేరకు పోస్టుమార్టం జరుగుతోందని ఆయన తెలిపారు. ఏటూరు నాగారం ఎన్‌కౌంటర్‌పై విచారణకు మరో జిల్లాకు చెందిన డిఎస్‌పిని అధికారిగా నియమించామని, దీనిపై విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు.

# సింగరేణి ఏడు కొత్త బొగ్గుగనుల్లో ఉత్పత్తికి చర్యలు

### కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ రాబోయే ఐదేళ్లలో ఏడు కొత్త బొగ్గుగనుల ద్వారా ఉత్పత్తికి చర్యలు తీసుకుంటోంది. ఇందుకు అవసరమైన ప్రణాళికలను సైతం సిద్ధం చేస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ బొగ్గు ఉత్పత్తి పెరుగుదల తీరుతెన్నులపై పార్లమెంట్‌కు నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి పెంపుదల ఆశాజనకంగా లేదని పేర్కొంది. 2021-22 వార్షిక సంవత్సరంలో 67.23 మిలియన్ టన్నుల బొగ్గును, 2023-24లో 72.52 మిలియన్ టన్నుల మేర సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేసిందని వివరించింది.
ఈ విధంగా మూడేళ్లలోనూ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి స్వల్పంగా 7.86 శాతం మాత్రమే వృద్ధి కనపరచిందని తెలిపింది. ఇదే సమయంలో బొగ్గు ఉత్పత్తి వృద్ధికి సంబంధించి ఒడిశాలో ఏకంగా 34.47 శాతం సాధించిందని వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో 239.40 మిలియన్ టన్నుల ఉత్పత్తితో అగ్రస్థానంలో ఉండగా, తదుపరి రెండో స్థానంలో 207.25 మిలియన్ టన్నులతో ఛత్తీస్‌గఢ్, 191.15 మిలియన్ టన్నులతో మూడవ స్థానంలో జార్ఖండ్, 159.22 మిలియన్ టన్నులతో నాల్గవ స్థానంలో మధ్యప్రదేశ్, 72.52 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో తెలంగాణ ఉందని నివేదికలో కేంద్రం పేర్కొంది.

# రెండుతలల పాము కంటే రేవంత్ డేంజర్

### 7న కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జ్‌షీటు వేస్తాం

### రేవంత్ నిజస్వరూపం ప్రజలకు చూపుతాం: హరీశ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 2:** సీఎం రేవంత్ రెడ్డి అపరిచితుడు అని, ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు సూచించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు తలల పాము కంటే డేంజర్ అని, అని చైతన్యవంతులైన ప్రజలు ఇకనైనా రెండు నాల్కల ధోరణి గల నాయకులను నమ్మొద్దని, మోసపోతే ఎంతో గోస పడుతరని హరీశ్‌రావు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ నెల 7న ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జిషీట్ వేస్తామన్న ప్రకటించారు. రాజకీయ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని బాధ్యతగా మాట్లాడాలి.. మెలగాలి. ప్రజలు పిచ్చోళ్లు మనం ఏదైనా మాట్లాడొచ్చు.. నరం లేని నాలుక ఏదైనా మాట్లాడొచ్చు అని ఆయన మాట్లాడుతున్నాడు. మోసం చేయడం మాకు అలవాటు, మోసపోవడం ప్రజలకు అలవాటు అని నిస్సంకోచంగా చెప్పిండు రేవంత్ రెడ్డి. ఇక్కడ డబుల్ స్టాండర్డ్ లేదు.. ఆయన మనసులో ఉన్నది చెప్పినట్టు ఉండు. నా ప్రయత్నం అంతా రేవంత్ నిజ స్వరూపం ప్రజలకు చూపించాలన్నదదే తపన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ఏడాది కాలంలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి భాష, తీరుకు భయపడుతున్నారు తల్లిదండ్రులు. మా పిల్లల మీద ప్రభావం పడే అవకాశం ఉందని బాధపడుతున్నారు. రెండు వైపుల పదును కలిగిన కత్తితో కూడా జాగ్రత్తగా ఉండవచ్చు... కానీ ఈ డబుల్ టంగ్ లీడర్లతో మాత్రం చాలా ప్రమాదకర మన్నారు. సమాజానికి చాలా నష్టం చేస్తారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక రేవంత్ మాట తీరులో మార్పు వచ్చిందని ఆరోపించారు. ఈ నెల ఏడో తేదీన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జీషీటు వేస్తామని తెలిపారు. సీఎం అయ్యాక కూడా ఆయన మాట మార్చిన తీరును అందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. రెండు నాల్కల ధోరణిలో రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ చేశారని ఎద్దేవా చేశారు. మాట మార్చడంలో, పూటకో మాట మాట్లాడడంలో రేవంత్ రెడ్డి దిట్ట అన్నారు.

## ఎన్ని రోజులు ఈ నిర్బంధాలు, ఎంతకాలం ఈ మోసాలు

### రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు2:** ఈ ఏడాది కాలంలో రేవంత్ ప్రభుత్వం సత్తా ఏంటో తెలిసిపోయిందని, కేవలం పోలీసులతో పాలన చేస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్ని రోజులు ఈ నిర్బంధాలు.. ఎంతకాలం ఈ మోసాలు. అని నిప్పులు చెరిగారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.
కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. గురుకులాల్లో స్థితిగతులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్‌ఎస్వీ నాయకులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో గురుకులాలు అద్భుతంగా తీర్చిదిద్దబడితే రేవంత్ ప్రభుత్వం వాటిని నాశనం చేస్తోందన్నారు.
కేసీఆర్ హయాంలో గురుకుల విద్యార్థులు ఎవరెస్టుతో పాటు కిలిమంజారో పర్వతం అధిరోహించారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. గురుకులాల్లో అధ్వాన్నంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేశాం. మా విద్యార్థి విభాగం గురుకులాల్లో సమస్యలు అధ్యయనం చేస్తే రేవంత్ రెడ్డికి వచ్చిన ఇబ్బంది ఏంటి.? అసెంబ్లీ సమావేశాలున్న నేపథ్యంలో ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడానికే మా బృందాలు పర్యటిస్తున్నాయి.

# తెలంగాణలో వైద్యసేవలను ప్రపంచం గుర్తిస్తోంది

### ప్రజలకు వేగంగా మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

### త్వరలో రూ.2 వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనానికి శంకుస్థాపన

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు వేగంగా మెరుగైన వైద్య చికిత్సలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ తెలిపారు. వైద్యం, సామాజిక భద్రత, విద్య సామాన్య ప్రజలకు అందించే లక్ష్యంగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖలో ఏడాది చేపట్టిన కార్యక్రమాలను మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తుతో కలసి వివరించారు. వైద్య రంగంలో మౌలిక సౌకర్యాలు ఎంత ఉన్నాయనేది ముఖ్యం కాదనీ, దానిని సమర్థంగా వినియోగించే యంత్రాంగం ఉండటం ముఖ్యమని చెప్పారు. తెలంగాణలో వైద్య సేవలను ప్రపంచం గుర్తిస్తోందనీ, ఇక్కడ శిక్షణ పొందిన నర్సులకు పలు దేశాలలో మంచి ఆదరణ ఉందని పేర్కొన్నారు. త్వరలో రూ.2 వేల కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి శంకుస్థాపన చేయనున్నామనీ, ఇందులో 2000 కు పైగా బెడ్ల సామర్థ్యం ఉంటుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విభజన కారణంగా కొన్ని విభాగాధిపతుల పోస్టులు ఆ రాష్ట్రానికి తరలిపోగా, ఇన్‌చార్జిల స్థానంలో కొత్తగా కొన్ని పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన త్వరలోనే భర్తీ చేస్తామనీ, ఇందుకోసం కసరత్తు జరుగుతోందని వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి నాలుగు దిక్కులా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇన్ పేషెంట్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదనీ, ఆ సంఖ్యకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలోని ప్రతీ విభాగంలో అవసరమైన ఖాళీలను భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఉద్యోగులు, జర్నలిస్టుల వైద్య చికిత్సలకు సంబంధించి త్వరలోనే సమగ్రమైన విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అలాగే, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే అడ్మినిస్ట్రేషన్‌ను బలోపేతం చేయడం ముఖ్యమనీ, అందుకే ముందుగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు.

## రోడ్డుప్రమాదంలో యువ ఐపిఎస్ దుర్మరణం

**బెంగళూరు, డిసెంబరు 2:** ఎంతో కష్టపడి సివిల్స్ క్లియర్‌చేసాడు. చెన్నో ఆశలతో పోస్టింగ్‌లో చేరాలని వెళుతున్న యువ ఐపిఎస్ అధికారి రోడ్డుప్రమాదంలో హటాన్మరణం ఆ కుటుంబానికి శోక సంద్రంలోకి నెట్టివేసింది. మధ్యప్రదేశ్‌కి చెందిన ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారి కర్ణాటకలోని హసన్‌జిల్లాలో తన మొదటి పోస్టింగ్ బాధ్యతలు చేపట్టేందుకు వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కర్ణాటక కేడర్‌కిచెందిన 2023 బ్యాచ్ అధికారి అయిన 26 ఏళ్ల హర్ష్‌బర్ధన్ మరణించడం తీవ్ర విషాదంగా మారింది. ఆయన మైసూరు పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్నాడు. హసన్‌కు దాదాపు పది కిలోమీటర్ల దూరంలోని కిట్టనే సమీపంలో సాయంత్రం 4.20 గంటలకు ఈ ప్రమాదంజరిగింది. బర్ధన్‌ప్రయాణిస్తున్న కారు టైరు పగిలిపోవడంతో డ్రైవర్ డిఎఆర్ కానిస్టేబుల్ మంజేగౌడ అదుపు తప్పింది. ఆకారు ఒక ఇంటిని రోడ్డుపక్కన చెట్టుని ఢీకొట్టింది. బర్ధన్ తలకు బలమైన గాయాలు కావడంతో హసన్‌లోని జనప్రియ ఆసుపత్రికి తరలించారు. బెంగళూరుకు తరలించి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేసినా అప్పటికే చికిత్స పొందుతూ మరణించాడు.

## సూరత్ బిజెపి మహిళానేత ఆత్మహత్య

సూరత్, డిసెంబరు 2: గుజరాత్‌లోని సూరత్‌నగరానికి చెందిన34 ఏళ్ల బిజెపి మహిళా నాయకురాలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూరత్‌లోని వార్డు నంబరు 30లో దీపికా పటేల్ అనే బిజెపిన మహిళా మోర్చా నాయకురాలు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆమెభర్త రైతు. ఆమెకు ముగ్గురు పిల్లలున్నారు. ప్రస్తుతం ఈ ఆత్మహత్యకు సంబంధించి పోలీసులు విచారణ ప్రారంభించారు. దీపికా పటేల్ తన ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. కార్పొరేటర్ చిరాగ్ సోలంకి ఇతర కుటుంబ సభ్యులు ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తే అప్పటికే ఆమె చని పోయినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు.

# యేడాది పాలనలో దశాబ్దకాల అభివృద్ధి

### రూ.100 కోట్లతో రోడ్ల నిర్మాణం

### రైతుల సంక్షేమానికై లిఫ్ట్‌ల పూర్తిస్థాయి మరమ్మతులు

### రుణమాఫీలో తెలంగాణ రికార్డు

### అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



**ప్రభాతవార్త, సూర్యాపేట:** అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంతో విశ్వాసంతో ఉన్నారు. వారికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం. అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నాం. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం. 6 గ్యారంటీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతున్నాం. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా విస్మరించకుండా సమర్థవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. కోదాడ ప్రాంత అభివృద్ధి లో భాగంగా 100 కోట్లతో రహదారుల నిర్మాణము చేపడుతున్నట్లు, కోదాడ ప్రాంత సర్వతో ముఖావృద్ధే తమ లక్ష్యం అని రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి నల మాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గంలో సోమవారము ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి 9 నుండి మోతే వరకు 25 కోట్లతో నిర్మించే డబల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. బరాకత్ గూడెం నుండి కాగిత రామచంద్రపురం వరకు 20 కోట్లతో నిర్మించే డబల్ రోడ్డు నిర్మాణానికి, శాంతినగర్ నుండి నడిగూడెం వరకు 25 కోట్లతో నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణానికి, ఆకు పాముల నుండి రత్నవరం వరకు 16 కోట్లతో నిర్మించే డబ్బులు రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కోదాడ పట్టణంలో లారీ ఆఫీస్ నుండి కొమరబండ జంక్షన్ వరకు నాలుగు లేన్ రోడ్డు విస్తరణ కు 18 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. కోదాడ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్ అండ్ వి సబ్ డివిజన్ కార్యాలయ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. చనుపల్లి నుండి అనంతగిరి వరకు 20 కోట్లతో చేపట్టే డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు, ఆకు పాములలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. తాను చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని ప్రతిసారి జరిగే ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తున్నారని మంత్రి ఉత్తం గుర్తు చేశారు. కోదాడ ప్రాంతంలో ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేందుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయిస్తున్నట్లు ఈ మేరకు నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు.

# యథేచ్ఛగా బియ్యం దందా

>> ఉంది. పిసరంత తనిఖీలలో దొరుకుతూనే ఉంది,. రేషన్ బియ్యం దందాకు ఆయువు పట్టుగా ఉండే క్షేత్రస్థాయి కేంద్రాలను చక్కబరచకపోతే ఎంత నిఘా పెట్టినా అది డొల్లగానే ఉంటుంది. రోజూ బియ్యం కొనుగోలు కోసం వాహనాలలో తిరిగే వ్యాపారులను పూర్తిగా కట్టడి చేయాలి. రేషన్ దుకాణాలను, మండలస్థాయి నిల్వకేంద్రాలను నిరంతం తనిఖీ చేసి స్టాక్ లెవల్స్ పరిశీలించాలి అప్పుడే బియ్యం రవాణాకు తెరపడే అవకాశం ఉంది. తెలంగాణలో వీధి వీధి తిరుగుతూ నూకలు బియ్యం కొంటామని పాత ఆటోలను పట్టుకొని ఇంటి ముందకే చిరువ్యాపారులు వస్తూ ఉంటారు. ఇలా సేకరించిన బియ్యంను తెలంగాణలో అక్రమబియ్యం రవాణ చేసే కొంత మంది సెలక్టడ్ పెద్ద వ్యాపారులకు విక్రయిస్తారు. వీరంతా రైసుమిల్ యజమానుల సంఘాల లీడర్లు అని అందరికీ తెలుసు. వాని కనుసన్నలలోనే తెలంగాణలో ఇలాంటి బియ్యం కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా సంచార దుకాణాలు వెలిసాయి. వీటిపై దృష్టిపెట్టి వారిపై చర్యలు తీసుకోవాల్సిన నిఘా యంత్రాంగం ఎందుకో ఏమో నిష్క్రియగా ఉన్నాయి.

### రేషన్ దుకాణాలలోతూకం దందా

రేషన్ దుకాణాలలో తూకం దందా కూడా బియ్యం అక్రమరవాణాకు రాచమార్గం ఏర్పాటు చేసింది. ఒక కుటుంబంలో ఆరుగురు వుంటే ప్రతి ఒక్కరికి ఆరు కిలలోల చొప్పున 36కిలోల బియ్యం ఇవ్వాల్సి వుంటుంది. తూకంలో అరకిలో నుంచి ముప్పావు కిలో వరకు దండుకుంటారు. కొంత మంది డిలర్లు గన్నీబ్యాగుతో బియ్యం తూకం వేస్తారు. గన్నీబ్యాగు బరువును తీసివేయకుండా నిమానిమాలు తూకం వేస్తారు . దీనితో సంచికి నాలుగు వందల గ్రామలులు డీలరకు మిగులుతుంది. ఇలా పోగుచేసిన బియ్యంను పక్కా ప్రణాళికలతో వ్యాపారులకు విక్రయిస్తారు. రేషన్ బియ్యం తీసుకొచ్చిన లారీ నుంచి నేరుగా బియ్యం సేకరణ చేసే వ్యాపారుల అడ్డకు చేరుతుంది. బియ్యం తరలిసునతన్న లారీలకు జిపిఎస్ అనే గుడ్డికుక్కను కావలి పెట్టారు. జిపిఎస్‌కు బదులు లారికి ఒకటి, ఎల్ఎస్‌పాయింట్‌లో, డీలర్ వద్ద సిసి కెమెరాలను అమర్చినట్లయితే ఏ దుకాణాలలో ఎంతెంత బియ్యం దించరనే విషయం పరిశీలించడం సాధ్యాం కాదు.

### మండల్ లెవల్ స్టాక్ పాయింట్లు

మండల స్థాయి బియ్యం నిల్వచేసే స్టాక్ పాయింట్లు బియ్యం అక్రమ రవాణాకు అతిపెద్ద వనరుగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో డీలరు బియ్యం తూకం వేసి బయోమెట్రిక్ తీసుకొని ఇవ్వాల్సి ఉంటుంది. కాని మండల స్థాయి నిల్వ కేంద్రం నుంచి డీలరు ఎదట తూకం వేయకుండా బియ్యం సరఫరా జరుగుతోంది. దీనితో 50కిలోల పరిమాణంలో బియ్యం బస్తాలో ఉండటంలేదు. సంచి బరువు 500 గ్రాములు తగ్గుతుంది.

దేవాదాయ-ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వము
శ్రీ జమ్ములమ్మ దేవత & శ్రీ పరశురామ స్వామి దేవస్థానము
జమ్మిచెడు గ్రా., గద్వాల మం., జోగులాంబ గద్వాల జిల్లా
బహిరంగ వేలము ప్రకటన
లేఖ నం. S.J.& P.S.D/2024 తేది: 30.11.2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల టౌన్ (జమ్మిచేడు)లో వేంచేసియున్న శ్రీ జమ్ములమ్మ మరియు పరశురామ స్వామి దేవస్థానము యొక్క 2025 సం॥నకు ప్రసాదములు అమ్ముకొను హక్కు బహిరంగ వేలము తేది: 10.12.2024 మంగళవారము నాడు మ.2.00లకు దేవస్థానము ప్రాంగణములో నిర్వహించబడును. ఈ వేలములో పాటలో పాల్గొనదలచిన వారు తేది: 10.12.2024 మంగళవారము నాడు మ.2.00లోపు డి.డి. రూపములో డిపాజిట్ చెల్లించవలయును. డి.డి.లు తీయవలసిన చిరునామా : Executive Officer, Sri Jammulamma & Parashurama Swamy Devasthanam, Gadwal పేరు మీద డి.డి. తీయవలెను. దేవస్థానము వారు సూచించిన షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనగలరు. మిగతా వివరములకు దేవస్థాన కార్యాలయమునందు సంప్రదించగలరు.
DIPR.NO. 7358-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 02.12.2024 సం/-. కార్యనిర్వహణాధికారి.

## కెసిఆర్ అంటే మొక్క కాదు.. వేగుచుక్క

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 2:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును సీఎం రేవంత్ రెడ్డి కలుపు మొక్క అని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పీకేయడానికి కేసీఆర్ అంటే ఒక మొక్క కాదని... కేసీఆర్ ఒక వేగుచుక్క అని పేర్కొన్నారు. తెలంగాణను సాధించిన శక్తి కేసీఆర్ అని కొనియాడారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తే చూస్తూ ఊరుకోబోమని కవిత హెచ్చరించారు. ముఖ్యమంత్రి, మంత్రులు తిట్లతోనే పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలన లో నిధులు వరదలై పారేవని... ఇప్పుడు తిట్లు పారుతున్నాయని మండి పడ్డారు. రైతుబంధును శాశ్వతంగా తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## నిజాం షుగర్స్ కన్సల్టెంట్‌గా ఫార్చున్

### రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని నిజాం దక్కన్ షుగర్స్ పునరుద్ధరణకు సంబంధించి అధ్యయన బాధ్యతలను క్యాపిటల్ ఫార్చున్స్ కంపెనీకి రాష్ట్ర సర్కార్ అప్పగించింది. మార్చి లోపుగా నివేదికను అందచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. నిజాం షుగర్స్‌ను పునరుద్ధరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన నేపథ్యంలో అందుకు చర్యలు చేపట్టింది. ఈ షుగర్స్‌ను పునరుద్ధరించినప్పటికీ, తాము నడపలేమని భాగస్వామ్య సంస్థ అయిన డెల్టా పేపర్స్ లిమె టెడ్ గతంలోనే ప్రభుత్వానికి స్పష్టం చేసింది. సంస్థలో 51 శాతం వాటాను కలిగియున్న డెల్టాకు స్పస్తీ పలకా లంటే ఆస్థుల విలువ, సాంకేతిక స్థితిగతులు, న్యాయపరమైన చిక్కులు తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిం చింది. ఇందులో భాగంగా నిజాం షుగర్స్‌పై అధ్యయనం చేసి ఆస్థుల విలువను లెక్కించి అవసరమైన సలహాలు, సూచనలతో నివేదికను సమర్పించడానికి క్యాపిటల్ ఫార్చున్స్ అను సంస్థను కన్సల్‌టెంట్‌గా ఎంపికచేసి బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం సదరు కన్సెల్‌టెంట్ షుగర్ ఫ్యాక్టరీ ఆస్తుల విలువ లెక్కింపుపై దృష్టి సారించింది. ప్రస్తుతం కర్మాగారాల్లో గల యంత్రం పరికరాలు వినియోగించే స్థితిలో ఉన్నాయా లేదా, మరమ్మతులతో నడిపించుకునే వీలు ఉంటుందా, లేదంటే కొత్తవి కొనుగోలు చేయాలా అన్న వివరాలు సేకరించనుంది.

## అదానీ అవినీతిపై చర్చ జరగకుండా

## రాజ్యసభ వాయిదా: అనిల్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** అదానీ అవినీతిపై అమెరికా ప్రభుత్వం ఇచ్చిన నోటీసులపై రాజ్యసభలో చర్చకు కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎంపీలు మందాడి అనిల్ కుమార్ యాదవ్, నీరజ్ డాంగి, ఇమ్రాన్ ప్రతాప్ ఘడి, ఇటీవల జరిగిన అజ్మీర్ షరీఫ్ దర్గా ఘటనపై , అదానీ పై అమెరికా ఇచ్చిన నోటీసులపై చర్చకు లఘుచర్చకు అనుమతించాలని సెక్షన్ 267 నోటీసు ఇచ్చారు. రాజ్యసభలో సోమవారం వీటిపై చర్చకు నిరాకరించడానికి అవకాశం లేకపోవడంతో రాజ్యసభ చైర్మన్ సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

## 5 నుంచి టిబిపిఒ మెరిట్ అభ్యర్థులకు

## సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 7 వరకు కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ శాఖలో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్(టీబీపీవో) పోస్టులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన మెరిట్ అభ్యర్థులకి ఈ నెల 5 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 5 నుంచి 7 వరకు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వ హించనున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కాని వారు ఈ నెల 9న హాజరు కావాలని సూచించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 14/2022ను జూలై 7, 2022ను టీజీపీఎస్సీ జారీ చేసింది.

## అంబేద్కర్ వర్సిటీ బిఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్)

## నోటిఫికేషన్ విడుదల.. 21 వరకు దరఖాస్తు గడువు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బిఎడ్‌తోపాటు బిఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్) అర్హత పరీక్ష నోటిఫికేషన్‌ను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జారీ చేసింది. బిఎడ్, బిఎడ్(స్పెషల్ ఎడ్యుకేషన్) 2024-25కి సంబంధించిన నోటిఫికేషన్ వర్సిటీ సోమవారం విడుదల చేసింది. నోటిఫికేషన్‌కి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోడానికి ఈ నెల 21 తుది గడువుగా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి(సీవోఈ) డాక్టర్ భోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంట్రన్స్ ఫీజు రూ. 1000గానూ.. ఎస్సి, ఎస్టి, వికలాంగులకు రూ.750గా నిర్ణయించినట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో డెబిట్/క్రెడిట్ కార్డ్ ద్వారా లేదా టీఎస్ ఆన్‌లైన్ ఫ్రాంఛైజీ కేంద్రాలలో చెల్లించాలన్నారు. ఈ నెల 31న తెలంగాణలోని పరీక్ష కేంద్రాల్లో బిఎడ్ (జనరల్) ఉదయం 9 నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం బిఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్) మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు పరీక్ష తేదీకి రెండు రోజుల ముందు తమ హాల్ టికెట్స్‌ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 040-23680333/444/555 లో లేదా విశ్వవిద్యాలయ వెబ్ పోర్టల్‌లో సంప్రదించాలని సూచించారు.



చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరమర్శించిన ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

## మృతుల కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా

### ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**చేవెళ్ల, డిసెంబరు 2, ప్రభాతవార్త:** చేవెళ్ల మండలం అలూరు స్టేజీ సమీపం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చేందిన కుటుంబాలను ఐదు లక్షల రూపాయలను ఎక్స్‌గ్రేషియాను అందజేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం రాత్రి చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలోని చికిత్స పోందుతున్న మృత దేహాలను,చికిత్స పోదుతున్న బాదితులను చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి పరిశిలించారు.

ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి గాయపడిన బాలమణికి ఉచితంగా చికిత్సను అందజేస్తామన్నారు. మృతి చేందిన నలుగురు వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఐదు లక్షల రూపా యలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రమాంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్సను అందజేస్తామన్నారు. సిఎం రెవంత్‌రెడ్డితో మాట్లాడి చేవెళ్ల జాతీయ రహదారి పనులను త్వరలో ప్రారంబిస్తామన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి వెంట చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన బీంభరత్ ఉన్నారు.

# గొప్ప పాలనాదక్షుడు, రాజనీతిజ్ఞుడు మర్రి చెన్నారెడ్డి



మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు

### తెలంగాణ, హర్యానా గవర్నర్‌లు జిష్ణుదేవ్‌వర్మ, బండారు దత్తాత్రేయ

### 28వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 2, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడు, రాజనీతిజ్ఞుడు, మార్గదర్శకుడని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలు కొనియాడారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ గార్డెన్‌లోని ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారెడ్డి ముందుచూపు ఉన్న వ్యక్తి అని, ముందు చూపుతో తెలంగాణ ఉద్య మాన్ని చేపట్టి, రెండు సార్లు ముఖ్య మంత్రిగా, రెండు సార్లు గవర్నర్‌గా, కేంద్ర మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని సస్య శ్యామ లంగా తీర్చిదిద్దటమే చెన్నారెడ్డికి అర్పించే నిజమైన నివాళని అన్నారు. చెన్నారెడ్డి ఆశయాలను, సిద్ధాంతాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని, ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ మర్రి చెన్నారెడ్డి గొప్ప రాజకీయవేత్త అని, ఆయన స్ఫూర్తితోనే తాను ఎంపీటీసీగా, జెడ్‌పీటీసీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి, నేడు స్పీకర్ అయ్యానని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మర్రి చెన్నారెడ్డి విషయపరిజ్ఞానంతో పాటు అనుభవం గల రాజనీతిజ్ఞుడని, ఎప్పుడు ఏ వ్యక్తికి ఎలా న్యాయం చేయాలో తెలిసిన దూరదృష్టి కలిగిన మహానేత అని కొనియాడారు. మాజీ మంత్రులు సమరసింహారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు, బీసీ కమీషన్ ఛైర్మన్ నిరంజన్, మాజీ ఎమ్మెల్యే, మర్రి చెన్నారెడ్డి తనయుడు మర్రి శశిధర్‌రెడ్డి, ఆయన పెద్ద కుమారుడు మర్రి రవీందర్‌రెడ్డి, మనుమలు మర్రి ఆదిత్యరెడ్డి, మర్రి పురోవర్‌రెడ్డి, దైవజ్ఞశర్మ, కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమళ్‌కుమార్, ఎం.సి.మహేందర్ బాబు, కాంగ్రెస్ నేతలు వి.డి.కృష్ణ, పోతరాజు భాస్కర్, వాజిద్‌హుస్సేన్, అంజిరెడ్డి మరియు చెన్నారెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అనంతరం చెన్నారెడ్డి రాక్‌గార్డెన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంకు యువత నుండి విశేష స్పందన లభించింది.

# కాళేశ్వరరావు ఇప్పుడు కూలేశ్వరరావుగా మారాడు

### ఫిరాయింపులపై మాట్లాడే నైతికత హరీశ్‌కు లేదు

### బిఆర్ఎస్ రుణమాఫీ బ్యాంకు వడ్డీలకే సరిపోలేదు: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** కాళేశ్వరరావు ఇప్పుడు కూలేశ్వర రావుగా మారి పోయారని మాజీమంత్రి హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చమత్కారం చేశారు. సిఎల్‌పి లో సోమవారం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లోకి చేరడానికి మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపణ చేశారు. గతంలో కూడా వైఎస్‌ఆర్‌ను కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతానని మెరపెట్టు కున్నారని గుర్తుచేశారు. హరీశ్‌రావు ప్రయత్నాలు ఆయన అతితెలివి చూసే ఆ సమయంలో కెసిఆర్ దూరం పెట్టారని వివరణ ఇచ్చారు. అసలు ఫిరాయింపుల గురించి మాట్లాడే హక్కు నైతికత హరీశ్‌రావుకు లేనేలేదని ఆదిశ్రీనివాస్ మండి పడ్డారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ సినిమా అయి పోయిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ హయాంలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేతో ఎటువంటి ప్రయోజనం లేదని విమర్శించారు. మేం ఎవరి లెక్కలు ఎంతో తేల్చడానికి సర్వేలు చేస్తున్నామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు బిసి కులగణనకు వ్యతిరేకమా అనుకూలమా తెలపాలని ఆయన నిలదీశారు. అక్రమ నిర్మాణాలు కూల్చాలని కెసిఆర్ అన్నారు. హైదరాబాద్ మునిగిపోవాలని బిఆర్ఎస్ నేతలు భావిస్తున్నారా అని ఆయన ప్రశ్నిం చారు. అబద్దాలు ఆడే హరీష్‌రావు ఇప్పటికైన నిజాలు చెప్పాలని ఆయన సూచించారు. రైతుల వడ్డీ కూడా కట్టలేకపోయింది రుణమాఫీ బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని ఆయన అన్నారు. మేం పది నెలలలో 22వేల కోట్లు రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. వాగులు, వంకలు, కొండలుకోనలకు గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని ఆయన ఆరోపిం చారు. కౌలు రైతుకు బోనస్ ఇచ్చామని ఆది తెలిపారు. పదేళ్లలో రైతుకు 80వేల కోట్లు వేశామని హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ సీజన్‌లో కాళేశ్వరం నుంచి ఒక్క చుక్క విని యోగంలోకి రాలేదని ఆయన తెలిపారు. పదేళ్ల పాలించి ఒక్క డిఎస్‌సి కూడా నిర్వహించని చరిత్ర బిఆర్ఎస్‌ది అని ఆయన అన్నారు.

# ఘనంగా తెలుగు వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

### శాంతాబయోటెక్ వరప్రసాద్‌రెడ్డికి విశిష్ట పురస్కారం ప్రదానం



డాక్టర్ వరప్రసాద్‌రెడ్డిని విశిష్ట పురస్కారంతో సత్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, వర్సిటీ సిబ్బంది, మేయర్ నీలారెడ్డి తదితరులు.

**హైదరాబాద్ (నిజాంపేట), డిసెంబరు 2, ప్రభాతవార్త :** పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 39వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాచుపల్లి సాయినగర్‌లోని విశ్వవిద్యాలయం బాచుపల్లి ప్రాంగణం భవన సముదాయం ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి తదితరులు హాజర య్యారు. అనంతరం గౌరవ అతిథులు మాట్లా డుతూ సోమవారం తెలుగు విశ్వవిద్యాలయం 39వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వర్సిటీ సభ్యులకు, స్టాఫ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వర్సిటీ నూతన క్యాంపస్ బిల్డింగ్ కాంప్లెక్స్‌ను మంత్రితో కలిసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు సాహిత్యం, లలిత కళలు, సాంస్కృతిక రంగాల్లో ఎంతగానో కృషి చేసిన తెలుగు ప్రముఖులకు తెలుగు వర్సిటీ యేటా విశిష్ట పురస్కారం అందజేసి గొప్పగా సత్కరించు కుంటుందని, అందులో భాగంగానే సాంస్కృతిక విభాగం నుండి ఈసారి శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ డాక్టర్ కోడూరు ఈశ్వర వరప్రసాద్‌రెడ్డికి మంత్రి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారి ప్రయాణం ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని కోరుకుంటూ వరప్రసాద్‌రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగువర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు, రిజిస్ట్రార్ హనుమంతరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ కృష్ణంరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి, మాజీ వైస్‌చాన్సలర్లు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# 7 నుండి జనవరి 2 వరకు సిఎం కప్-2024 క్రీడోత్సవాలు

### గ్రామ స్థాయి నుంచి 36 ఈవెంట్స్‌లో పోటీలు

### 7, 8లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 2:** తెలంగాణ ను నెంబర్ వన్ క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి జారీచేసిన దిశా నిర్దేశాలు,ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7 నుండి జనవరి 2 వరకు 36 ఈవెంట్స్‌లో సిఎం కప్ 2024 క్రీడోత్సవాలను నిర్వహించుటకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రీడోత్సవాలను విజయంతం చేయుటకు ఈ నెల 7,8 తేదీల లోపు సిఎం కప్2024 డాట్ తెలంగాణ డాట్‌గవ్‌డాట్‌ఇన్ నందు ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు. పోటీలలో పాల్గొనే ప్రతి క్రీడాకారుని ప్రతిభను మదింపు చేసి, ప్రోత్సహిస్తారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసి , వారిని ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రథమంగా గ్రామ పంచాయతీ, మండల/మున్సిపాలిటీ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడాపోటీలు నిర్వహించ నున్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో పోటీలు జరుగుతాయి. ఎన్నడూ లేనివిధంగా సమాజంలో అందరూ భాగమనే భావనతో పారా క్రీడాకారులను కూడా సిఎంకప్ 2024లో భాగస్వాములను చేయుటకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ నెల 7,8 తేదీలలో గ్రామ పంచాయితీ స్థాయి పోటీలతో దిలీఖ్బి ద్వ్బి 2024 క్రీడోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈ నెల 10 నుండి 12 వ తేదీ వరకు మండల / మున్సిపల్ స్థాయిల్లో క్రీడా పోటీలు జరుగుతాయి. 16 నుండి 21 వ తేదీ వరకు జిల్లా స్థాయిలోను, ఈ నెల 27 నుండి జనవరి 2 (2025)వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయి. ప్రతి క్రీడాకారునుకి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో 36 క్రీడ్నాశాలలో పోటీలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రమాణాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రస్థాయి క్రీడల పోటీలను 7 చోట్ల నిర్వహించనున్నారు. హైదరాబాద్‌తో పాటు కరీంనగర్, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్‌లలో నిర్దేశించిన ఈవెంట్స్‌లో రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణ కు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఏర్పాట్లు చేస్తున్నది.

# ఉనికి కాపాడుకోవడానికి బిజెపి చార్జ్‌షీట్లు

### బిజెపి హయాంలో నల్లధనం పెరిగింది: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి ఉనికిని కాపాడుకోవడాని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంలో చార్జ్‌షీట్ విడుదల చేసిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అపహాస్యంచేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్ర మాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. కనీస మద్దతు ధర కల్పించాల్సింది కేంద్ర ప్రభుత్వం దీనిపై ఇప్పటివరకు స్పందన స్పష్టత లేదని ఆయన విమర్శించారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న వడ్లకి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని ఆయన చెప్పారు. మద్దతుధరకి కి చట్టబద్ధత కల్పించాలేని మీరు రైతుల గురించి మాట్లాడుతారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో కోటి కుటుంబాలు ఉచిత కరెంట్ రాయితీ పొందుతున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరకాలంగా మహిళలకు రూ110 కోట్ల ఉచిత బస్ టికెట్లు ఇచ్చాం అని ఆయన తెలిపారు. ఏడాదికి 20వేల కోట్ల రూపాయలు వరకు సంక్షేమ కార్యక్రమాలకి ఇస్తున్నామని జీవన్‌రెడ్డి గణాంకాల చిట్టాను విప్పిచూపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రుణమాఫీ చేస్తున్నారా?యుపిఎ ప్రభుత్వం హయాంలో సోనియాగాంధీ జాతీయ స్థాయిలో రుణమాఫీ చేసిందంటే మళ్ళీ ఇక్కడే ఆ స్థాయిలో రుణమాఫీ జరిగింది. జాతీయ స్థాయిలో రుణమాఫీ చేసి ఉంటే రాష్ట్రానికి 20 వెల కోట్లు అదా అయ్యేవి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఇతర హామీలని కూడా అమలు చేస్తాం అని ధీమా వ్యక్తంచేశారు.

బీజేపీ నల్లధనం తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 10 లక్షలు వేస్తాం అన్నారు, కానీఇంకా నల్లధనం పెరిగిపోయింది అని ఎద్దేవాచేశారు. మేము రైతుల రుణమాఫీ గురుంచి మాట్లాడుతుంటే బీజేపీ అంబానీ, అదానీ రుణాలు మాఫీ అంటుంది అని ఆయన విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు మాఫీ చేస్తే చేయండి కానీ అదే చేతితో రైతులకి మాఫీ చేయండి అని ఆయన అన్నారు. దేశానికి అన్నం పెట్టేది రైతు ఆయనకు అన్యాయం చేయకండి అంటూ సలహా ఇచ్చారు.



నర్సింగ్ కళాశాలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

## నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్‌లను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి వర్చువల్‌గా నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్‌లకు ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రభుత్వ వైద్యకళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డీఎంహెచ్ఓ వెంకటరవణ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ పద్ధతిలో ప్రభుత్వనర్సింగ్ కళాశాలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను మంత్రు లతో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా అనంతగిరి మెడికల్ కళాశాల నందు కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారం భోత్సవం చేశారు. కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ ఫండ్ విడుదలలో సిఎం రేవంత్ రికార్డు: సామా రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** సిఎంఆర్ఎఫ్ ఫండ్స్ రిలీజ్ చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రికార్డు సాధించారని ఏడాది కాలంలో రూ.830కోట్లు విడుదల చేశారని ఎక్స్‌వేదికపై కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు.నాటి బిఆర్ఎస్ దొంగల పాలనకు నేటి ప్రజాపాలనకు తేడాకు ఇదే నిదర్శనం అని సామా పోల్చిచూపారు. పేదవారి ఆరోగ్యంపై కూడాపైసలు దిగమింగినది బిఆర్ఎస్ అవినీతి పందికొక్కుల పాలన చూశామని ఆయన ఆరోపిం చారు. సిఎంఆర్ఎఫ్ అంటేనే పారదర్శకంగా మార్చినాం పుట్ట చెవుడు, మూగ పిల్లల జీవితాలలో వెలుగునిస్తూ పేదల గుండెలు కాపాడే ఇంటి పెద్దన్న భాద్యత చూస్తున్నామని సామా రామ్మోహన్‌రెడ్డి అన్నారు.పూర్వం సగటున ఏడాదికి 480కోట్ల రూపాయలు విడుదల చేయగా ప్రస్తుతం 830కోట్ల రూపాయల చెక్కులు బాధితులకు ఇచ్చారని తెలిపారు.

## మరణించిన ప్రభుత్వఉద్యోగికి అంత్యక్రియల ఛార్జీలు పెంపు

### రూ.20 వేల నుంచి రూ.30 వేలు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగి మరణించినప్పుడు ఇచ్చే అంత్యక్రియల ఛార్జీలను పెంచింది. ఇప్పటివరకు అంత్యక్రియల ఖర్చు రూ.20 వేలు ఉండగా, దానిని రూ.30 వేలకు పెంచుతూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి వేతన సవరణ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా విశ్రాంత ఉద్యోగుల కుటుంబాల్లో కూడా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మరణాంతరం ఆర్థిక సాయం ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలబడుతోంది.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

## మాలల్లోని కొందరు స్వార్థపరులే వర్గీకరణకు వ్యతిరేకం

### వివేక్ వెంకటస్వామి వెంటనే కాంగ్రెస్‌కు రాజీనామా చేయాలి

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఎస్సీ వర్గీకరణకు అడ్డుకునే శక్తి ఉంటే.. కాంగ్రెస్ పార్టీకి వెంటనే రాజీనామా చేసి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలో చేరాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జన కార్యక్రమంపై మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడేది మాలల్లో ఉండే కొందరు స్వార్థపరులేనని .. ఆ స్వార్థపరులే మనువాదులు అని కృష్ణ మాదిగ మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత కాలం దళితుల విముక్తి కోసం పాటుపడ్డారని ..అయితే ఆయన లేని సమయంలో ఆయన స్ఫూర్తిని కొనసాగించాల్సిన దళిత వర్గాలు.. ఆ దళిత వర్గాల్లో ఎదిగిన మాల వర్గం ఆయన స్ఫూర్తికి భిన్నంగా.. సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తూ ఇవాళ ముందుకు నడుస్తున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణని దేశంలో అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతుంటే స్వార్థపరులైన మాలలు వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. మాలలు అంబేద్కర్ వారసులు కాదని, అంబేద్కర్‌ను అవమానిస్తున్నారని ఆరోపించారు. మనువాదుల సంఖ్య మాలల్లో పెరిగిందన్నారు. దళితుల్లో ఎదిగిన వర్గం మిగిలిన వర్గాల హక్కులను హరించడానికి కుట్రలు చేస్తున్నప్పుడు వారు అంబేద్కర్ వ్యతిరేకులేనని మందకృష్ణ మాదిగ అన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ పోరాట స్ఫూర్తిని ఈ దేశంలో ముందుకు నడిపించేది మాదిగలేనని మందకృష్ణ మాదిగ అన్నారు. సామాజిక న్యాయ పోరాటానికి అడ్డు తగిలేవారే మనువాదులు అని నాడు అంబేద్కర్ పోల్చారని గుర్తుకు చేశారు. దళితుల్లో ఎదిగిన వర్గం మిగిలిన వర్గాల హక్కులను హరించడానికి కుట్రలు చేస్తున్నప్పుడు వారు అంబేద్కర్ వ్యతిరేకులేనని అన్నారు.

వివేక్ వెంకటస్వామికి ఎస్సీ వర్గీకరణకు అడ్డు తగిలే శక్తి ఉంటే.. కాంగ్రెస్కు రాజీనామా చేసి వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



శీతలపానీయం బాటిల్‌ను చూపుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

## రూ. 600 కోట్ల కోకాకోలా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభించిన సిఎం రేవంత్

### ఎంతోమందికి దీనితో ఉద్యోగావకాశాలు : సిఎం

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని అనుమతించక పోవడంతో ఉద్రిక్తత

**ములుగు, డిసెంబరు 2, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లాలో భారీ బడ్జెట్‌తో నిర్మించిన హిందుస్థాన్ కోకోకోలా బేవరేజ్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్లాంట్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. సోమవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని బండతిమ్మాపూర్ గ్రామ శివారులో సుమారు రూ.600 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన హిందుస్థాన్ కోకోకోలా బేవరేజ్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంటును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, కోకోకోలా కంపెనీ సీఈఓ. జాన్ పబ్లో రోల్డ్, కంపెనీ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రిబ్బన్ కట్‌చేసి యంత్రాలను ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ మొత్తం కలియతిరిగి శీతల పానీయాల తయారీ విధానంపై కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమానికి హెలికాప్టర్ ద్వారా ప్లాంట్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధలు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా స్థానికులకు ఉద్యోగావకాశాలు దొరుకుతాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆంక్షారెడ్డిలను ముఖ్యమంత్రి వద్దకు పిలుపు సిబ్బంది ప్లాంట్‌లోకి అనుమతించకపోవడంతో నర్సారెడ్డి వర్గీయులు ప్లాంట్ లోపలికి చొచ్చుకుపోయి గజ్వేల్ గడ్డ నర్సారెడ్డి అడ్డా అంటూ నినాదాలు చేయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నర్సారెడ్డి, ఆంక్షారెడ్డిలను పిలిపించుకొని బుజ్జగించినట్లు సమాచారం.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యకర్తలకు అభివాదం చేస్తూ వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం, స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి బందారు శ్రీకాంత్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లక్‌రెడ్డి, గాడిపల్లి భాస్కర్, సర్దార్‌ఖాన్, కొన్యాల బాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్త, కొడిత్యాల ప్రభాకర్, దేవేందర్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# అప్పులు దాటి.. అభివృద్ధి బాట

### ఆర్థిక క్రమశిక్షణకు పెద్దపీట

### తెచ్చిన అప్పులు రూ.52,118 కోట్లు

### వడ్డీలు, కిస్తుల చెల్లింపులకు రూ. 64,516 కోట్లు

### ప్రతిష్టాత్మక పథకాలకు రూ.61,194 కోట్లు: సిఎంఒ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 2:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు తొలి ఏడాది నుంచి ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అప్పులతో అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఆర్థికంగా క్రమశిక్షణను పాటించింది. ఈ మేరకు సిఎం కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 2014 నుంచి 2023 వరకు పదేండ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. వాటికి చెల్లింపులైన వడ్డీలు, కిస్తీలన్నీ కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు అవరోధాలుగా మారాయి. వాటిని అధిగమించి ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే బీఆర్ఎస్ పదేండ్ల పాలనలోని ఆర్థిక స్థితిగతులపై అసెంబ్లీలోనే శ్వేతపత్రం విడుదల చేశారు. గత ప్రభుత్వం చేసినట్లుగా ఇష్టా రాజ్యంగా అప్పుల జోలికి వెళ్లకుండా నియంత్రణ పాటించింది. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకొని ప్రణాళిక ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానం అనుసరించింది. ప్రభుత్వ ఉద్యోగులకు నెలలో ఎప్పుడు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితి నుంచి.. ఫస్ట్ తారీఖున జీతాలు వేసే పద్ధతిని పునరుద్ధరించింది. గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు లక్ష కోట్ల బిల్లులను క్రమపద్ధతిలో చెల్లించే విధానం అనుసరించింది. గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. అంటే అప్పు తెచ్చిన దానికంటే ఎక్కువగా రీపేమెంట్లు చేసి తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారం తగ్గించింది. 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర ప్రభుత్వం ర52,118 కోట్లు అప్పులు తీసుకుంది. ఇదే వ్యవధిలో రూ. 64,516 కోట్లు రీపేమెంట్లు (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు తిరిగి చెల్లింపులు) చేయటం గమనార్హం. వీటికి తోడుగా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ప్రతిష్టాత్మక పథకాలకు రూ.61,194 కోట్లు ఖర్చు చేసింది. ఒకవైపు అప్పులను తీరుస్తూనే.. గ్యారంటీల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకానికి అవసరమైన నిధులను సమీకరించటంలో ఆర్థిక శాఖ కీలక పాత్రను నిర్వర్తించింది. ఏక కాలంలో రైతులకు రూ.20617 కోట్ల రుణమాఫీ చేసి రికార్డు నెలకొల్పింది. రాష్ట్రంలోని 25.36 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక్క ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధికి దాదాపు రూ.57 వేల కోట్లు ఖర్చు చేసింది. రుణమాఫీతో పాటు రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా, పంట నష్ట పరిహారానికి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, సన్న వడ్ల బోనస్‌కి భారీగా నిధులను ఖర్చు చేసింది. రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారంతో పాటు బాధితులకు సాయం అందించేందుకు రూ.260 కోట్లు కేటాయించింది. అప్పులను తీరుస్తూనే మొదటి ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ అమలుకు శ్రీకారం చుట్టింది. మహాలక్ష్మి, గృహజ్యోతితోపాటు యువ వికాసాన్ని అమలు చేసింది. గతంలో నిర్లక్ష్యానికి గురైన నిరుద్యోగులకు ఉద్యోగాలపై భరోసాను కల్పించింది. తొలి ఏడాదిలోనే వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది. 54,520 ప్రభుత్వ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ పూర్తి చేసి.. ఎంపికైన అభ్యర్థులకు నియామక ప్రక్రియను పూర్తి చేయటం విశేషం. వీటితో పాటు చేయూత, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్తు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, బియ్యం సబ్సిడీ, స్కాలర్‌షిప్ లు, డైట్ ఛార్జీల పెంపు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలన్నింటికీ రూ.61,194 కోట్లు ఖర్చు చేసింది. బీసీ, మైనారిటీలకు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నవంబర్ నాటికే దాదాపు రూ.9,888 కోట్లు ఖర్చు చేసింది.

రైతు భరోసా రూ.7,625 కోట్లు,
రైతు రుణమాఫీ రూ. 20,617కోట్లు,
చేయూత రూ.11,382కోట్లు,
రాజీవ్ ఆరోగ్యశ్రీ-రూ.890కోట్లు
ఎల్పిజి సబ్సిడీ-రూ.442 కోట్లు
గృహజ్యోతి-రూ.1234కోట్లు
పవర్ సబ్సిడీ-రూ.11,141 కోట్లు
రైతు భీమా-రూ.1,514 కోట్లు
రైస్ సబ్సిడీ-రూ.1,647 కోట్లు
స్కాలర్‌షిప్పులు,డైట్-రూ.1,016 కోట్లు
ఆర్టీసీ-రూ.1,375 కోట్లు
కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ రూ.2,311 కోట్లు
మొత్తం రూ.61,194 కోట్లు

# ప్రధాని మోడీ విధానాలతో భవిష్యత్‌లో దేశానికి ముప్పు

### సిపిఎం తప్ప అన్ని పార్టీలకు అదానీ, అంబానీల ముడుపులు

### రైతులు దివాలా తీస్తున్నారు.. పోరాటాలతోనే ప్రభుత్వాలకు బుద్ధి

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**మిర్యాలగూడ, డిసెంబరు 2, ప్రభాతవార్త:** దేశంలో సిపిఎం పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీలకు అదాని, అంబాని ముడుపులు అందాయని, ప్రధాని మోడి విధానాల వల్ల భవిష్యత్‌లో దేశానికి ముప్పు వాటిల్లుతుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వీ.రాఘవులు అన్నారు. సిపిఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా సోమవారం మిర్యాలగూడలో వేలాది మందితో మహాప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్‌పి క్యాంపులో జరిగిన మహాప్రదర్శనలో కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలతో కలిసి బహిరంగ సభలో మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజలకు మాత్రం పేదరికం వచ్చేలా విధానాలను అనుసరిస్తున్నార న్నారు. రైతు చట్టాలను రద్దు చేశారని, గతంలో ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా మోడి వెనక్కి తగ్గారని, అ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మరోమారు రైతులు ఢిల్లీ బాట పడుతున్నారని, రైతులకు కనీసం గిట్టుబాటు ధర చట్టం తేవాలని, సంక్షోభం నుండి వ్యవసాయాన్ని కాపాడాలని, ఢిల్లీ అందోళనలో అమరులైన రైతుల కుటుంబాలను ప్రభుత్వం అదువాలని, అ సమయంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మోడి విధానాల వల్ల రైతులు దివాలా తీస్తున్నారని, అప్పులు, అత్మహత్యలు పెరిగి గ్రామాలను వదిలి పట్టణాలకు వసల వెళ్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలను పేదలపై మోపేందుకు గతంలో అదాని తెలంగాణకు రూ.2022కోట్లు, అంధ్రాకు రూ.1750కోట్లు లంచంగా ఇచ్చాడని అరోపించారు. రూ.2.యూనిట్‌కు దొరికే వద్యుత్ రూ.2.49 పెట్టి జగన్ ఒప్పందం చేసుకున్నాడని అరోపించారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ నిజాయితీగా లేదని, సిపిఎం పార్టీ మాత్రమే పేదల కోసం నిజాయితీగా పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వం భూములను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్టాట్ పథకాన్ని తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాడని, దీని ద్వారా రైతు ఐడికార్డుతో భూమికి అనుసంధానం చేసి కంప్యూటీకరణ చేసి కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రాలకు హక్కులు లేకుండా మోడి కొత్త చట్టాలు తీసుకొస్తున్నారని, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలుగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తిరగబడితే ప్రభుత్వాల మనుగడ కష్టమని, ఇటీవల శ్రీలంక, నేపాల్‌లో జరిగిన పరిణామాలే ఉదాహరణ అన్నారు. లగచర్లలో ఫార్మాకంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండి పోరాడడం వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు.



మహాసభలో అభివాదం చేస్తున్న రాఘవులు, సీతారాములు, రంగారెడ్డి, మల్లు లక్ష్మి తదితరులు



# వరుసగా పిల్లల్ని కనేందుకు మహిళలు కుందేళ్లా?

### ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలపై ఎంపి రేణుక ఫైర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలో ప్రతిజంట ముగ్గురు పిల్లలకు జన్మనివ్వాలని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్‌భగవత్ ఇచ్చిన పిలుపును కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరి తీవ్రంగా స్పందించారు. వరుసగా పిల్లల్ని కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా అని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్యను ఎతినతచూపిస్తూ ఖాళీగా ఉన్నవారికి తమ పిల్లల్నిచ్చి పెళ్లిచేసేందుకు ఎవరూ సిద్ధంగా లేరని ఆమె అన్నారు.

ఉద్యోగంలేని యువకులకు తమ అమ్మాయినిచ్చి పెళ్లిచేసేందుకు ఎవరూ ఇష్టపడరు. దీనితో దేశంలో నిరుద్యోగ యువకులు వివాహాలు చేసుకోలేక పోతున్నారని, ఉద్యోగాలు లేని క్రమంలో తన భాగస్వామిని ఎలా రక్షించుకుంటాడని వృద్ధ తల్లితండ్రులే పిల్లల్ని చూసుకోడంతోపాటు పనులుకూడా ఇప్పటికీచేస్తున్నారని ఆమె అన్నారు. ఎక్కువమంది పిల్లల్ని కనాలని వారు చెపుతున్నారు. వరుసగా పిల్లల్ని కనడానికి మహిళలు కుందేళ్ల కాదని ఆమె అన్నారు. అలా చెప్పేవాళ్ల ఎంతమంది పిల్లల్ని పెంచగలిగారని వారి అనుభవమేంటో తెలుసు అని రేణుకాచౌదరి ఘాటుగా వ్యాఖ్యలుచేసారు.

ఆహార ధరలు, కల్తీ, ప్రయాణ ఖర్చులు పెరగడాన్ని ప్రస్తావించిన ఆమె ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాలయితే చికిత్సకయ్యే ఖర్చుభారీగా ఉంటుందన్న విషాన్ని ప్రస్తావించారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం నశించిపోతుందని ఆర్ఎస్ఎస్ అధినేత హెచ్చరించారు. కుటుం ప్రాధాన్యం వివరిస్తూ ప్రతి జంటా ముగ్గురుపిల్లలకు జన్మనివ్వాలని ఇచ్చిన పిలుపు ఇపుడు వివాదాస్పదమయింది.





లారీలో ఇరుక్కుపోయిన కారు

# ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం

### సోదరిని ఇంటివద్ద దింపేందుకు వెళ్తుండగా

### అక్క, తమ్ముడి దుర్మరణం

### మరో నలుగురికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్) డిసెంబరు 2, ప్రభాతవార్త :** మరో 15 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటామనుకున్న అక్కా తమ్ముడిని మృత్యువు కబళించింది. తమ ఇంటికి వచ్చిన అక్కా, బావతో పాటు మేనల్లుడు, మేనకోడళ్లను వాళ్ల ఇంటి వద్ద దింపేందుకు కారులో బయలు దేరగా మార్గమధ్యలో ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అక్కా, తమ్ముడు మృతిచెందడంతోపాటు బావకు, ముగ్గురు పిల్లలకు తీవ్ర గాయాల య్యాయి. అకస్మాత్తుగా లారీ డ్రైవర్ తన వాహనాన్ని స్లో చేయడంతో అప్పటికే వేగంగా వస్తున్న కారు లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతిచెందగా, పలువురికి గాయాలయ్యాయి. సోమవారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు వెల్లడించారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయిపల్లె గ్రామానికి చెందిన ఎరగదిండ్ల మనోజ్(25) అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్‌కు చెందిన తన అక్క చల్లా పద్మ (31), బావ చల్లా వెంకటేష్, మేన కోడళ్ల గంగా, యమున, మేనల్లుడు చల్లా అర్జున్‌లను తీసుకుని సోమవారం ఉదయం వనపర్తి నుంచి కారులో కుంట్లూర్‌కు బయలు దేరాడు. మార్గమధ్యలో ఔటర్ రింగ్‌రోడ్డుపై కోహెడా -పెద్దఅంబర్‌పేట మార్గంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న కారుకు ముందు అతి వేగంగా వెళ్తున్న లారీని డ్రైవర్ అకస్మాత్తుగా నెమ్మదించాడు. దీంతో కారులో ప్రయాణిస్తున్న మనోజ్ తేరుకునేలోపే లారీనీ వెనుకవైపు నుంచి ఢీకొట్టగా లారీలో కారు ఇరుక్కుపోయింది. ఈ ఘటనలో కారు నడిపిస్తున్న మనోజ్‌తో పాటు అతని అక్క పద్మలు అక్కడికక్కడే మృతిచెందగా, అతని భావ వెంకటేష్, మేన కోడళ్ల గంగా, యమున, మేనల్లుడు చల్లా అర్జున్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలం నుంచి కుంట్లూర్‌కు మరో 15 నిమిషాల్లో చేరుకుం టారనుకున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మృతుల బంధువులు రోదిస్తున్నారు. మృతుల తండ్రి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు.



# తమిళనాడులో ఫెంగల్ బీభత్సం

**చెన్నై, డిసెంబరు 2:** తమిళనాడులో ఫెంగల్ తుఫాను పెనువిధ్వంసం సృష్టించింది. తమిళనాడు, పుదుచ్చేరిరాష్ట్రాల్లో ఇప్పటికీ భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరువణ్ణామలై, విల్లుపురం, పుదుచ్చేరి వరదలతో అతలాకుతలం అయ్యాయి. తిరువణ్ణామలైలో ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. 25 మంది పెద్దవారు ఐదుగురు పిల్లలు వరకూ కొండచరియల కింద ఇరుకునిపోయారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తిరువణ్ణామలైన విల్లుపురం, కళ్లకురిచ్చితోపాటు మొత్తం ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్‌ప్రకటించారు. ఈ మూడు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. తిరుచ్చి విల్లుపురం హైవేపై వరదనీరు భారీగాచేరింది. పుదుచ్చేరిలోని కాలనీలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. దీనితో అధికారులు వరద సహాయక చర్యలు వేగవంతంచేసారు. తిరువణ్ణామలైలో దేవాలయం వద్దఉన్న నివాసంపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులుమరణించారు. తుపాను ఫెంగల్ ఆదివారం బలహీనపడి అల్పపీడనంగా మారింది. మరింత బలహీనపడుతుందని అంచనా. ఉత్తరకోస్తా,తమిళనాడు పుదుచ్చేరిలో దాదాపు స్థిరంగా ఉందని వాతావరణశాఖ తెలిపింది. కడలూరుకు ఉత్తరంగా 30 కిలోమీటర్లు, విల్లుపురానికి తూర్పున 40 కిలోమీటర్లు, చెన్నైకి నైరుతి దిశలో 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయి ఉన్న ఈ తుపాను క్రమేపీ పశ్చిమదిశగా కదులుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే చెన్నై మహానగరం మొత్తం వరదనీటిలో చిక్కుకుని ప్రజలను అతలాకుతలంచేస్తోంది. ఈ తుపాను ప్రభావంకర్ణాటకమీద కూడా పడుతోంది. కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బెంగలూరు, హసన్, మాండ్యా, రామనగర జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఉడుపి, చిక్కమగుళూరు, చిక్‌బల్లాపూర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ విధించారు. భారీ వర్షాల వల్ల ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దనిహెచ్చరికలు జారీ చేసారు.

# పది రోజుల్లో నిశ్చితార్థం.. అంతలోనే ఎస్సై బలవన్మరణం

### సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్సై ఆత్మహత్య

**వాజేడు, ప్రభాతవార్త:** కడుపేద కుటుంబం నుండి కష్టాల కడలికి ఎదురీది కష్టపడి కొలువు సాధించిన యువకుడు అతడు...ఆ కుటుంబానికి అన్ని తానై... ఆర్థికంగా ఇంటికి పెద్దదిక్కుగా నిలుస్తాడనుకున్న కుటుంబ సభ్యుల ఆశలు నిరాశలుగానే మిగిలాయి..త నబంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే క్రమంలో చిన్న తడబాటుకు తలవంచి ఆత్మహత్యకు పూనుకున్న ఘటనతో ఆ కుటుంబం కన్నీటి పర్యంతమ వుతుంది. వాజేడు మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ కి స్థానికంగా మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు ఉంది. అందరితో స్నేహపూర్వకంగా మలుగుతూ తనకంటూ ప్రత్యేకంగా ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. తను విధులు నిర్వహించిన ప్రతి చోట మంచి అధికారిగా ఉన్నతాధికారులతో ప్రశంసలు పొందాడు. అటువంటి వ్యక్తి వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పూనుకున్నాడంటే అధికారులే విస్మయానికి గురవుతున్నారు. ఎస్సై రుద్రారపు హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచిన విషాద ఘటన సోమవారం జిల్లాలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. వాజేడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ వ్యక్తిగత కారణాలతో మండల పరిధిలోని పూసురు ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలో కల ఫెరియాడో రిసార్ట్ లోని హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచాడు.



ములుగు జిల్లాలో నిన్న ఉదయం జరిగిన భారీ ఎన్కౌంటర్ ఘటన నుండి ప్రజలు తేరుకోకముందే వాజేడు ఎస్ఐ ఆత్మహత్య చేసుకో వడంతో ప్రజలలో పలు రకాలుగా చర్చకు దారితీసింది. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం, వెంకటేశ్వరపల్లి కి చెందిన హరీష్ 2020 బ్యాచ్ ఎస్సై గా ఎంపికయ్యారు. ట్రైనింగ్ అనంతరం వాజేడు పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐగా మొదటి సారిగా విధులు నిర్వహించాడు. తర్వాత వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించారు. గత సంవత్సరం ఎన్నికలకు ముందు ములుగు సిసియస్ బదిలీ అయిన ఆయన మళ్ళీ జూన్ నెలలో వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్సైగా నియమితులై విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి ముళ్ళకట్ట పూసురు వద్ద వున్న ఫెరియాడో రిసార్ట్‌లో రూమ్ తీసుకొని ఉన్న ఎస్సై సోమవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సైగా చార్జ్ తీసుకొని ఆరు నెలలు అవుతోంది. ఎంతో కష్టపడి చదివించి తమ కుమారుడిని ఎస్సైని చేశామని తల్లి రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి తెప్పించింది. ప్రతి ఒక్కరికి సుపరిచితుడు, సౌమ్యుడు అయిన ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య చేసుకోవడంతో మండలం ఉలిక్కిపడింది. విధి నిర్వహణలో పని ఒత్తిడితోనా, లేక ఏదైనా ప్రేమా వ్యవహారం ఉందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు చెబుతున్న సమాచారం ప్రకారం ఇటీవల పెళ్లి సంబంధాలు, పెళ్లి పెట్టుకుందామని ఆలోచన ఉందని వారు వెల్లడించారు. రిసార్టులో ఎస్ఐ సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని మృతి చెందిన సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ శబరిష్ ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా ఘటనా స్థలం నుండి ఆధారాలను సేకరించారు. ఈ ఘటనపై వాజేడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఎస్సై హరీష్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు పలు కోణాలలో విచారణ ప్రారంభించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శబరీష్ మీడియాతో మాట్లాడుతూ ఎస్సై హరీష్ ఆత్మహత్య దురదృష్టకరమని వ్యక్తిగత కారణాలతో ఆత్మ హత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు ఆయన తెలిపారు. హరీశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

**నిరుపేద కుటుంబంలో పుట్టి.. ఎస్సైగా కొలువు కొట్టి..**

నిరుపేద కుటుంబాల్లో పుట్టి ఉన్నత చదువులు ఎస్సై ఎంపికై ఆత్మ హత్య చేసుకోవడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. 2025 ఫిబ్రవరిలో వివాహానికి అందరూ హాజరు కావాలని సన్నిహితులను కోరినట్లు తెలుస్తోంది.



# పదిరోజుల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### టేకులపల్లిలో 15.38 కోట్ల వ్యయంతో బిటి రోడ్ల శంకుస్థాపనలు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టేకులపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేద ప్రజలకు రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టేకులపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సింగ్యాతండా, కుంటల్ల, ఎర్రయిగూడెం, ఒడ్డుగూడెం, సంపత్ నగర్, గ్రామాల్లో సోమవారం 15.38కోట్ల వ్యయంతో బీటీ రోడ్లను నిర్మాణాలు చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సింగ్యాతండా నుంచి గొల్లగూడెం 2.2 కిలో మీటర్లు రహదారి, ఎర్రాయిగూడెం నుంచి చింతలకట్ట గ్రామం, దాసుతండా నుంచి ఎర్రబోడు 3.8 కిలో మీటర్లు, రహదారి పనులకు, ఒడ్డుగూడెం నుంచి పెద్ద చర్లపల్లి గ్రామం వరకు, గంగారం నుంచి ఉలవచెలక గ్రామం వరకు నిర్మించనున్న బీటి రోడ్ల శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ....శంకుస్థాపన చేసి రోడ్లు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిం చాలని సూచించారు. రానున్న పదిరోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడుతామని అన్నారు. అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామ న్నారు. మొదటి విడత స్థలం ఉండి, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక స్తోమత లేని పేదవారందరికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో సంక్రాంతి వరకు రైతు భరోసాను ప్రభుత్వం అదించనున్నదని తెలిపారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య కుంటుంబాన్ని పరామర్శించి కుంటుం బానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. టేకుల పల్లి మండలంలోని గంగారం ఆశ్రమ పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీచేసి, వసతి గృహంలో వంటశాల, విద్యా ర్థులకు నాణ్యమైన బోజనం అందించాలని ఆదేశించారు.




# 'పింక్' టెస్టుకు రెడీ

## తుది జట్టులో కీలక మార్పులు
## బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా ఛేంజింగ్
## ఆస్ట్రేలియాతో 6 నుంచి రెండో టెస్టు

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి జరగనుంది. తొలి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్.. రెండో టెస్టుకు మాత్రం తుది జట్టులో మూడు మార్పులు చేస్తోంది. పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో గెలిచి 5 టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. ఇదే జోష్‌లో రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. ఈ సిరీస్‌లోనే కీలకమైన టెస్టుగా భావిస్తున్న పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. ఈ టెస్టే టీమిండియాకు కీలకంగా మారింది. గత పర్యటనలో భారత జట్టు ఇదే వేదికపై జరిగిన పింక్ బాల్ టెస్టులో చిత్తుగా ఓడింది. రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. అయితే, ఈసారి మాత్రం అలా జరగకూడదనే ఉద్దేశంతో టీమిండియా ఆటగాళ్లు ముమ్మర సాధన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తొలి టెస్టుకు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. జట్టుకు ఇదొక శుభ పరిణామం కాగా, తొలి టెస్టుకు దూరమైన వన్ డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా కోలుకున్నాడు. దీంతో ఆడిలైడ్ టెస్టు కోసం టీమిండియా తుది జట్టులో పలు మార్పులు చేసే దిశగా సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. తొలి టెస్టుతో పోలిస్తే.. రెండో టెస్టుకు భారత తుది జట్టులో మూడు మార్పులు చోటు చేసుకుంటాయనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో నెలకొంది. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, శుభ్‌మన్ గిల్ కూడా తుది జట్టులోకి రానున్నారు. దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్‌ల స్థానాలను రోహిత్, శుభమన్‌లతో భర్తీ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇక ఏకైక స్పిన్నర్‌గా పెర్త్ టెస్టులో ఆడిన వాషింగ్టన్ సుందర్ బెంచ్‌కే పరిమితం కావొచ్చని తెలుస్తోంది. అతడికి బదులు అనుభవం ఉన్న రవీంద్ర జడేజా వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది.

ఈ మూడు మార్పులు చేస్తే.. జట్టు సమతూకంగా మారుతుందని సెలక్టర్లు భావిస్తున్నారు. అంతేకాకుండా టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా మార్పులు చోటు చేసుకుంటాయని తెలుస్తోంది. యశస్వి జైశ్వాల్‌తో పాటు, రోహిత్ శర్మ ఓపెనర్‌గా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలు ఆడే దశగా మారుపలు చేస్తున్నారు. పెర్త్ టెస్టులో ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం కన్పిస్తోంది.

కాగా డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో ఈ టెస్టు జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ డే/నైట్ టెస్టు ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.



# కామన్వెల్త్ కరాటేలో పతకాల మోత మోగించిన తెలంగాణ

## భారత్ ఖాతాలో 2 స్వర్ణాలు, రెండు కాంస్య పతకాలు

**ఢిల్లీ:** కరాటే చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు మెరిశారు. దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా గత నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన 11వ కామన్‌వెల్త్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలుముగిశాయి. ఈకరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ కరాటే క్రీడాకారులు పతకాల మోత మోగించారు. ఆడుతున్న తొలి టోర్నీలోనే రాష్ట్రానికి చెందిన రామినేని రోహన్, అమ్రది విశాల్ రెడ్డి, తాళపత్రి ఆరాధ్య పతకాలు గెలిచి చరిత్ర సృష్టించారు. ఈ పోటీల్లో భాగంగా 63 కిలోల విభాగంలో రోహన్ స్వర్ణం గెలవగా, 57కిలోల కేటగిరిలో విశాల్‌కాంస్యం నెగ్గాడు. అలాగే 42కిలోలవిభాగంలో ఆరాధ్య స్వర్ణం గెలిచింది. అంతేగాక ఆమె అండర్-14 విభాగంలోనూ కాంస్యం సొంతం చేసుకుంది.



# ప్రపంచ చెస్ ఛాపియన్‌లో మళ్లీ డ్రా

## రసవత్తరంగా గుకేశ్, లిరెన్ మధ్య టోర్నీ

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో డ్రా ల పర్వం కొనసాగుతోంది. గుకేశ్, లిరెన్ మధ్య జరుగుతున్న ఈ మెగా టోర్నీ మరో రౌండ్‌ను ఇరువురు ఆటగాళ్లు డ్రాగా ముగించారు. తొలి మ్యాచ్‌లో లిరెన్ నెగ్గగా మూడో మ్యాచ్‌లో గుకేశ్ గెలిచాడు. ఇక 2, 4, 5వ మ్యాచ్‌లు డ్రా కాగా తాజాగా వరుసగా మూడో మ్యాచ్‌లోనూ అదే ఫలితం పునరావృతమైంది. 46 ఎత్తుల తర్వాత డ్రాకు ఇరువురూ అంగీకరించారు.

6 గేమ్‌లు గుకేశ్, లిరెన్ తలా 3 పాయింట్లతో (ముందుగా 7.5 పాయింట్లకు చేరినవారు విజేతగా నిలుస్తారు) కొనసాగుతున్నారు. కాగా మరో 8 గేమ్‌లు మిగిలున్న ఈ టోర్నీలో 8 మ్యాచ్‌ల తర్వాత ఇరువురికి సమాన పాయింట్లు ఉంటే అప్పుడు టై బ్రేక్ గేమ్స్‌కు అదనపు రోజును కేటాయించే అవకాశముంది. దాదాపు సగం దశకు చేరుకున్నప్పటికీ గుకేశ్, లిరెన్ ఇద్దరూ డ్రా లకు మొగ్గుచూపుతుండటంతో రాబోయే మ్యాచ్‌లలో పోరు మరింత రసవత్తరంగా ఉండటం ఖాయంగా కన్పిస్తోంది.

# తొలి టి20లో పాక్ గెలుపు

## జింబాబ్వేపై 57 పరుగుల తేడాతో విజయం

**ఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టీ20లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాడో ఆతిథ్య జింబాబ్వేపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ ఇన్నింగ్స్‌లో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 165 పరుగులు చేసి స్వల్ప స్కోరుకే ఆగిపోయింది. ఓమైర్ యాసఫ్ 16 పరుగులు, సైమ్ ఆయూబ్ 24







పరుగులు, ఉస్మాన్ ఖాన్ 30 బంతుల్లో 39 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు, సల్మాన్ అఘా 13 పరుగులు చేసి ఔటయ్యారు. ఆఖర్లో తయ్యబ్ తాహిర్ 25 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, ఇర్ఫాన్ ఖాన్ 15 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్ల స్కోరును వేగంగా రాబట్ట అజేయంగా నిలిచారు. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ సగరవ సికిందర్ రాజా, వెల్లింగ్టన్ మనకడ్జ, ర్యాన్ బర్గ్ తలో వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన జింబాబ్వే 15.3 ఓవర్లలో 108 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన సికిందర్ రజా 28 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, తదివనషీ మరుమని 20 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో రాణించారు. ఇక మిగిలిన 9 మందిలో ఏ ఒక్కరూ కనీసం 10 పరుగులైనా చేయలేకపోయారు. పాకిస్థాన్ బౌలర్లలో అబ్రార్ అహ్మద్ 3 వికెట్లు, సుఫియా 3 వికెట్లు దక్కించుకోగా, రవూఫ్ 2 వికెట్లు పడగొట్టాడు. దీంతో మూడు మ్యాచ్ల సిరీస్‌లో పాకిస్థాన్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. కాగా మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం పాకిస్థాన్ జట్టు జింబాబ్వేలో పర్యటిస్తోంది. తొలి టీ20కు ముందు జరిగిన మూడు మ్యాచ్ వన్డే సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డే గెలిచి సంచలనం సృష్టించిన జింబాబ్వే ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి సిరీస్‌ను కోల్పోయింది.

# వరల్డ్ టెన్నిస్ టూర్‌లో.. తెలంగాణ అమ్మాయి రిషితకు సింగిల్స్ టైటిల్

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్-జే 100 బాలికల సింగిల్స్ టైటిల్‌ను తెలంగాణ అమ్మాయి బసిరెడ్డి రిషితరెడ్డి కైవసం చేసుకుంది. ఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగిన ఈ టోర్నీలో భాగంగా ముగిసిన గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో రిషిత 4-6, 6-4, 6-3తో రష్యాకు చెందిన నెల్లి ఇవానోవాను చిత్తుచేసింది. ఈ టోర్నీ తొలి రౌండ్ నుంచి ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తూ ఆమె ఫైనల్‌కు చేరింది. ఇక తదుపరి తుది పోరులో రిషిత తొలి సెట్‌ను కోల్పోయింది. అయినప్పటికీ తర్వాత పుంజుకుని రష్యా అమ్మాయిని ఓడించింది. ఐటీఎఫ్ జూనియర్ ర్యాంకింగ్స్‌లో భాగంగా తెలంగాణలో అగ్రస్థానంలో ఉన్న రిషిత, భారత్‌లో 3వ ర్యాంకును కలిగి ఉంది. కాగా ఈ నెల 16, 19 తేదీలలో జరుగబోయే ఇంటర్నేషనల్ లాన్ టెన్నిస్ క్లబ్ రాడ్ లీవర్ క్లబ్‌లో రిషిత భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించనుంది.



# అప్పర్ సర్క్యూట్‌లో సుజ్లాన్ షేర్లు

**ముంబై, డిసెంబరు 2:** సుజ్లాన్ ఎనర్జీ స్టాక్ సోమవారం 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి ఒక్కోటి రూ.66.12 స్థాయి వద్ద ఎన్ఎస్ఈలో ప్రయాణాన్ని ముగించాయి. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.91,140 కోట్లకు చేరుకుంది. అయితే భారత స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న ఒడిదొడుకులతో పాటు అమెరికా అధ్యక్షుడిగా ఎంపికైన ట్రంప్ రెన్యూవబుల్ ఎనర్జీకి వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ రంగంలోని అనేక కంపెనీల షేర్లు కొంత కుదుపుకు గురైన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం స్టాక్ ఈ షాక్ నుంచి తిరిగి తేరుకుని వేగంగా దూసుకుపోవటం ప్రారంభించింది. సుజ్లాన్ స్టాక్ రేటింగ్ మార్చిన బ్రోకరేజ్.. కొత్త టార్గెట్ ధర గడచిన గత ఐదు రోజుల్లో సుజ్లాన్ ఎనర్జీ షేరు 2.72 పడిపోయింది. గత నెలలో షేరు 0.30 క్షీణతను చూసింది. సుజ్లాన్ ఎనర్జీ షేర్లు 6 నెలల్లో 32.24 రాబడిని అందించగా.. 2024లో ఇప్పటి వరకు పెట్టుబడిదారులు 72 శాతం మేర రాబడిని అందుకున్నారు. ఇక దీర్ఘకాలం విషయానికి వస్తే ఐదేళ్ల లో ఈ ఎనర్జీ స్టాక్ తన ఇన్వెస్టర్లకు 3173 శాతం భారీ రాబడిని అందించి మల్టీబ్యాగర్ గెయిన్స్ తెచ్చిపెట్టింది. బ్రోకరేజీల మాట ఇదే.. ఈ తరుణంలో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ షేర్లపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జేఎం ఫైనాన్షియల్ తన అంచనాలను వెల్లడించింది. ముందుగా రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీ షేర్లకు తీగ్రరేటింగ్ అందిస్తూ ఒక్కో షేరుకు టార్గెట్ ధరను రూ.81గా ఫిక్స్ చేసింది. సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ తన వృద్ధి సామర్థంపై మార్కెట్లకు ఇన్వెస్టర్లకు ఆశాజనక సంకేతాలను పంపుతోం దని బ్రోకరేజ్ వెల్లడించింది. వ్యాపార వృద్ధి, భౌగోళిక విస్తరణ కోసం సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ సానుకూల చర్యలు తీసుకుంటోందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రస్తుతం రెన్యూవబుల్ ఎనర్జీ కోసం కొనసాగుతున్న బూమ్ రానున్న 34 ఏళ్ల పాటు కొనసాగుతుందని ఇంధన రంగంలోని నిపుణులు చెబుతున్నారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి నెమ్మదించడంతో దాని ప్రభావం ఆరంభంలో సూచీలపై పడింది. దీంతో నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్ సూచీలు, మధ్యాహ్నం తర్వాత రాణించాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 79,743.87 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన కొద్దిసేపటికే మరింత నష్టాల్లోకి జారుకుని 79,308 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కోలుకుని లాభాల్లోకి వచ్చిన సూచి చివరికి 445.29 పాయింట్ల లాభంతో 80,248.08 వద్ద ముగిసింది. నిఫ్టీ 144.95 పాయింట్ల లాభంతో 24,276.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 11 పైసలు క్షీణించి 84.71 వద్ద ముగిసింది. సిమెంట్ ధరలు పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్ (3.93 శాతం) ప్రధానంగా లాభపడింది. ఆపై జేఎస్ డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72,68 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2659 డాలర్ వద్ద కొనసాగింది.




# 11% పెరిగిన ఇళ్ల ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు వార్షిక ప్రాతిపదికన సగటున 11 శాతం మేర (హౌసింగ్ ధరలు) పెరిగినట్లు ఓ నివేదిక వెల్లడించింది. జులై-సెప్టెంబర్ త్రైమా సికంలో అత్యధికంగా ఢిల్లీరాజధాని ప్రాంతంలో ఈ పెరుగుదల 32శాతంగా నమో దైంది. ఆయా నగరాల్లో వార్షిక ప్రాతిపదికన సగటున గృహాల ధరలు 11 శాతం పెరిగాయని, ఇంత చదరపు అడుగు సగటు రూ.11 వేలకు చేరిందని (కార్పెట్ ఏరియాను పరిశీలిస్తుంది) నివేదిక. 2021 నుంచి వరుసగా 15వ త్రైమాసికంలోనూ ఈ పెరుగుదల నమోదైందని, ఢిల్లీలో అత్యధికంగా ఈ పెరుగుదల 32 శాతం మేర పెరిగి సగటు ధర రూ.11,438కి చేరిందని నివేదిక పేర్కొంది. బెంగళూరులో ఒక్కో ఎస్ఎఫ్‌టి రూ.9,471 నుంచి రూ.11,743కు చేరిందని నివేదిక. త్రైమాసికంలోనూ ఈ పెరుగుదల నమోదైందని, అమ్మకానికి 10 లక్షల ఇళ్లు దేశంలో 8 ప్రధాన నగరాల్లో 10 లక్షల యూనిట్లు విక్రయం కావాల్సి ఉందని నివేదిక నివేదిస్తుంది. వార్షిక ప్రతిపదికన ఈ సంఖ్య తగ్గుతూ వస్తోందని



అత్యధికంగా ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్ లోనే దాదాపు 40 శాతం ఇళ్ల అమ్ముడవ్వాల్సి ఉందని నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో ఈ తరహా ఇళ్లు వార్షిక ప్రాతిపదికన 28 శాతం పెరిగినప్పటికీ, త్రైమాసిక ప్రాతిపదికన తగ్గుముఖం పట్టినట్లు నివేదిక.

# రిలయన్స్, ఓఎన్‌జిసిలకు బిగ్ రిలీఫ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న విండ్ ఫాల్ ట్యాక్స్‌ను రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంటుంది. ఒప్పందం గత క్రమంగా కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఎట్టకేలకు తన నిర్ణయాన్ని ప్రకటించింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తాజా నిర్ణయంతో రిలయన్స్, ఓఎన్‌జీసీలకు భారీ ఊరట లభించినట్లయింది. దీంతో ఆయా కంపెనీల రిఫైనింగ్ మార్జిన్లు పెరుగుతున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్), క్రూడ్ ఉత్పత్తులు ఎగుమతులపై 2022 జులై 1 నుంచి కేంద్రం విండో ఫాల్ ట్యాక్స్ విధిస్తోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ఆయా కంపెనీలకు పెద్దఎత్తున లాభాలు వస్తుండడంపై విధించే పన్నునే విండ్ ఫాల్ ట్యాక్స్‌గా ప్రకటించింది. రెండువారాల సగటు చమురు ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకోసారి ప్రభుత్వం ఈ రేట్లను సవరిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో విండ్‌ఫాల్ ట్యాక్స్ రద్దు చేయాలని కేంద్రం నిర్ణయానికొచ్చింది. దీనితోపాటు పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై ప్రభుత్వం విధిస్తున్న రోడ్డు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్సును కూడా రద్దు చేసింది. విండ్‌ఫాల్ రద్దు వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 1.30 శాతం లాభంతో రూ.1309 వద్ద ట్రేడవుతోంది.



# ఒకే రోజు 3,200 ఓలా స్టోర్లు..

**ముంబై, డిసెంబరు 2:** భారతదేశంలో ఇవి రంగంలో పెద్ద మార్పులు జరుగుతున్నాము. ఈ క్రమంలో పోటీ సైతం ఎక్కువగానే ఉన్నందున దీనిని తట్టుకునేందుకు, కస్టమర్లకు మరింతగా చేరువకావాలని ఓలా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ తనస్టోర్ల ఏర్పాటుతో పాటు సర్వీస్ మెరుగుపరచటంపై దూకుడు పెంచింది. దేశంలో అతిపెద్ద ఇవి టూవీలర్ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ డిసెంబర్ 20, 2024 నాటికి తన స్టోర్ నెట్‌వర్క్‌ను 4,000కి పెంచింది. 3,200కి పైగా కొత్త స్టోర్లు తెరవబోతున్నందున ఓలా దేశంలోని అన్ని పిన్‌కోడ్‌లను కవర్ చేస్తూ అతిపెద్ద ఇవి పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఇది దేశంలో యాక్సెస్, వృద్ధి, స్వీకరణను ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా కంపెనీ సర్వీస్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తూ, కొత్తగా ప్రారంభించిన అన్ని స్టోర్‌లు సర్వీస్ ఫెసిలిటీలతో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో కంపెనీ తన స్టోర్లను ఏకంగా నాలుగు రెట్ల వేగంతో విస్తరించింది. దేశం ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీవైపు వేగంగా కదులుతోందని ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా తాము స్టోర్ నెట్ వర్క్ విస్తరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో విస్తృత డి2సి నెట్ వర్క్‌తో పాటు నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్ కింద టచ్‌పాయింట్‌లు, టైర్-1 నగరాలను దాటి దేశం మొత్తాన్ని కవర్ చేయనున్నట్లు వెల్లడించారు. వీటి ధరలు సాధారణ మధ్య తరగతి వినియోగదారులకు అందుబాటులో రూ.40వేల నుంచి రూ.65 వేల మధ్య ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఇది గ్రామీణ, సెమీ అర్బన్ కస్టమర్లను టార్గెట్ చేసి విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి డెలివరీలను 2025 ఏప్రిల్-మే మధ్య నుంచి ప్రారంభించాలని చూస్తోంది. కస్టమర్లు కేవలం రూ.499 చెల్లించి తమ ఇవిని బుక్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రస్తుతం అమ్మకాలతో పాటు యూజర్ ఎక్స్ పీరియన్స్ మెరుగుపరచటంపై దృష్టిసారించినట్లు ప్రకటించింది. ఇప్పుడు 'ఇవి' స్వీకరణను వేగవంతం చేయడానికి రోల్‌అవుట్ ప్లాన్‌ను రెట్టింపు చేస్తోంది. భారీస్టోర్ విస్తరణ, సేవా కేంద్రాలతో పాటు, కంపెనీ ఇటీవల ప్రారంభించిన హైపర్‌సర్వీస్ చొరవకు ఊపందుకుంటుంది. అదనంగా ఓలా 2025చివరి నాటికి సేల్స్ అండ్‌సర్వీస్‌లో 10 వేలమంది భాగస్వాములను ఆన్‌బోర్డ్‌చేయడానికి నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టింది.




# వాణిజ్యం

## అదానీ గ్రీన్ ఎనర్జీ ర్యాలీ

**ముంబై, డిసెంబరు 2:** అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ షేర్లు తమ బలమైన ర్యాలీని కొనసాగిస్తున్నాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో అదానీ గ్రీన్ కంపెనీ షేర్లలోని దూకుడు ర్యాలీ కూడా కొనసాగింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు దాదాపు 9 శాతానికి పైగా పెరిగి రూ.1447.70 స్థాయికి చేరుకున్నాయి. దీంతో అదానీ స్టాక్ కేవలం నాలుగు ట్రేడింగ్ సెషన్లలోనే పెట్టుబడిదారులకు 61 శాతం రాబడిని తెచ్చిపెట్టింది. అయితే దీనికి కారణంగా గ్రూప్ సీఎఫ్ఓ జుగేషిందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలేనని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ మరియు జూన్ మధ్య కాలంలో రద్దు చేసిన డాలర్ బాండ్‌ను పునరుద్ధరించడాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇతర గ్రూప్ సంస్థలు కూడా ఏడాదిలోపు పబ్లిక్ బాండ్ విక్రయాలను అన్వేషించవచ్చని సింగ్ స్పష్టం చేశారు. అయితే దీనికి కొద్దిరోజుల ముందు అదానీ గ్రీన్ కంపెనీపై అమెరికాలో లంచాల ఆరోపణలు దర్యాప్తులో రావటంతో కంపెనీ తన 600 మిలియన్ డాలర్ల బాండ్ విక్ర



యాలను ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం గౌతమ్ అదానీ, ఇతర గ్రూప్ ఇతర గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఎలాంటి లంచం ఆరోపణలు లేవని భారతీయ కంపెనీ పేర్కొంది. ఇదే క్రమంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో కంపెనీలు రాబోయే 12 నెలల వరకు అన్ని రుణ సేవల అవసరాలను కవర్ చేయడానికి తగినంత లిక్విడిటీని కలిగి ఉన్నాయని సీఎఫ్ఓ వెల్లడించారు. దీంతో అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ షేర్లు రికార్డు సమయంలోనే లంచాల ఆరోపణలతో చూసిన నష్టాలను తిరిగి కవర్ చేశాయి. దీంతో ఇన్వెస్టర్లు సైతం హర్షం వ్యక్తంచేస్తున్నారు. కంపెనీ అమెరికా కోర్టు ఆరోపణలను ఇప్పటికే ఖండించిన సంగతి తెలిసిందే. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్.. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ఉన్నప్పటికీ అదానీగ్రూప్ లిస్టెడ్ స్టాక్స్ హవా మాత్రం బులిష్‌గానే కొనసాగుతోంది. ఏపిసెజ్ ఇన్వెస్టర్ డే2024 లో పాల్గొన్న బ్రోకరేజ్‌లు బలమైన వృద్ధి అంచనాల మధ్య అదానీ పోర్ట్స్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ షేర్లకు 63 శాతం వరకు పెరగవచ్చని తమ టార్గెట్ ధరలను అందించాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.